# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 11-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:92 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### సజ్జలకు నోటీసులు పంపిస్తాం...

వైసీపీ సీనియర్ నేత, ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. శైలజ మంగళవారం స్పష్టం చేశారు.

### హనీమూన్ హత్య..

మేఘాలయలో జరిగిన ఒక విషాదకర సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. హనీమూన్‌కు వెళ్లిన దంపతుల్లో భర్త రాజా రఘువంశీ హత్యకు గురయ్యాడు. ఈ హత్యను అతని భార్య సోనమ్ కిరాయి హంతకులతో కలిసి చేయించిందని పోలీసులు గుర్తించారు. ఈ కేసును మరింత లోతుగా దర్యాప్తు చేయగా దిగ్భ్రాంతికరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి.



# దుందుభి వాగులో ఇసుక దందా..!



జడ్చర్ల: మిడ్జిల్ మండలం కొత్తపల్లి శివారు దుందుబి వాగులో ఇసుక అక్రమ దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్నా.. సంబంధిత శాఖల అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు. రోజుకు వందలాది టిప్పర్ల ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలుతుంది. ఇదేమి తమకు తెలియదన్నట్లు ఇసుకాసురులకు అధికారులు, పోలీసులు వంత పాడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ (టీజీఎండీసీ) వే బిల్లులు ఇవ్వడం మాత్రమే తమ పని అన్నట్లు. మిగతా పర్యవేక్షణ తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తుండగా, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు జాడే కనిపించడం లేదు. ఆయా శాఖల నుంచి క్వారీ వద్ద సిబ్బందిని ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. చేయడం లేదు. నీటిపారుదలశాఖ అధికారుల పర్యవేక్షణ మచ్చుకైనా లేదు. ఇచ్చిన అనుమతుల మేరకే తవ్వకాలు చేపడుతున్నారా.. బఫర్ జోన్లోకి వచ్చారా లేదా అన్న విచారణ చేయని దుస్థితి నెలకొంది.

### నిబంధనలు గాలికి వదిలి....

కొత్తపల్లి ఇసుక క్వారీలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. నిబంధనల ప్రకారం 2.5 మీటర్లు తవ్వకాలు మాత్రమే చేపట్టాల్సి ఉండగా.. సుమారు 10 మీటర్లకు పైగా తవ్వకాలు చేస్తున్నా అధికారులు.. ఇసుక క్వారీ పర్యవేక్షణను సంబంధిత అధికారులు జాడ లేకపోవడంత నిర్వాహకులు ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అవినీతికి పాల్పడి ఆక్రమాలను ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- నిబంధనలు అతిక్రమించి ఇసుక తరలింపు – 10 మీటర్ల మేర తవ్వకాలు..
- క్వారీలో ఇంకా కొనసాగుతున్న ఇసుక తవ్వకాలు
- జాడలేని టీజీఎండీసీ అధికారులు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు



### సామర్థ్యానికి మించి ఇసుక తోలకాలు......

సామర్థ్యానికి మించి ఇసుకను టిప్పర్లలో తరలిస్తున్నా పట్టించుకునే వారు లేరు. 10 టైర్ల లారీలో 12 క్యూబిక్ మీటర్లు (19.5 టన్నులు), 12 టైర్ల లారీలో 16 క్యూ.మీ (26 టన్నులు) మాత్రమే తరలించాల్సి ఉండగా అంతకు మించి లారీలపై చెక్కలు అడ్డుపెట్టి తరలిస్తున్నారు. టీజీఎండీసీ జారీ చేసే వేబిల్లులో 19.5 టన్నులని పేర్కొంటున్నా.. అధికంగా తరలిస్తున్నారు. అంతేగాక జిల్లా పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ నిర్మాణాలకు మాత్రమే ఇసుకను రవాణా చేయాల్సి ఉండగా హైద రాబాద్, రంగారెడ్డి తదితర సుదూర ప్రాంతాలకు తర లించి హద్దులు దాటి సొమ్ము చేసుకుంటున్నారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుకను తరలించాల్సి



ఉన్నా.. అందుకు విరుద్ధంగా రేయింబవళ్లు తరలిస్తున్నారు. ప్రతి వాహనాన్ని జీపీఎస్ ద్వారా ట్రాక్ చేయాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇసుకను లారీలో నింపడానికి సుమారు రూ.9 వేలు వసూలు చేస్తుండగా.. దూర భారాన్ని బట్టి రూ.30 వేల నుంచి రూ.40 వేలకు పైగా విక్రయిస్తున్నారు.

### హద్దుల నిర్ధారణ వరకే మా బాధ్యత..

కొత్తపల్లి క్వారీకి సంబంధించి పట్టా భూముల హద్దుల నిర్ధారణ చేశామని, తదుపరి బాధ్యత టీజీఎండీసీ అధికారులదేనని తహసీల్దార్ రాజు తెలిపారు.

హద్దుల లోపలే తవ్వకాలు చేస్తున్నారని అధికారులు చెబుతుండటం గమనార్హం..

### పట్టించుకోని రవాణాశాఖ....

అధిక లోడ్తో వెళ్తున్న ఇసుక లారీలను రవాణాశాఖ అదికారులు కూడా పట్టించుకోవడం లేదు. సామ ర్థ్యానికి మించి ఇసుకను తరలిస్తున్నా ఎక్కడకూడా రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు కనిపించడం లేదన్న విమర్శలున్నాయి.

### ఏపీలో గ్రూప్-1 మెయిన్స్ రిజల్ట్స్ విడుదల




### టీజీపీఎస్సీ గ్రూప్-3 సర్టిఫికెట్ల వెరిఫికేషన్ వాయిదా







## అంతర్జాతీయ సిని సిటీగా తీర్చిదిద్దేందుకు
# డీపీఆర్ తయారీకి ఆదేశం

- సినిమా షూటింగ్ అనుమతులకు సింగిల్ విండో పద్ధతి
- థియేటర్లలో ఆహార పదార్థాల అధిక ధరల నియంత్రణకు చర్యలు
- ఎఫ్డీసీకి కేటాయించిన భూముల ప్రస్తుత స్థితిపై నివేదిక కోరిన ఉపసంఘం
- చిత్రపురి కాలనీ సమస్యలపై ఏర్పాటు చేసిన కమిటీతో తదుపరి భేటీ
- ఈ నెల 14న ఘనంగా గద్దర్ ఫిలిం అవార్డుల ప్రదానోత్సవం

హైదరాబాద్,జూన్10,(నిజం చెపుతాం) తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి సినీ నగరంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని అధికారులను కేబినెట్ ఉపసంఘం ఆదేశించింది. మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి. శ్రీధర్‌బాబులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సినీరంగ ప్రముఖులు, అధికారులతో సమావేశమై కీలక అంశాలపై చర్చించింది.


## ఉగ్రవాదానికి పాకిస్థానే
# తండ్రి లాంటిది

- ఉగ్రవాద నిరోధక ప్యానెల్‌కు వైస్ చైర్మన్ గా పాకిస్థాన్ ను నియమించిన ఐరాస
- ఐక్యరాజ్యసమితి నిర్ణయాలు ఇటీవలి కాలంలో ప్రశ్నార్థకంగా మారాయన్న రాజ్‌నాథ్
- 9/11 సూత్రధారికి పాక్ ఆశ్రయం ఇచ్చిందని గుర్తుచేసిన కేంద్ర రక్షణ మంత్రి




జూన్10,(నిజం చెపుతాం) కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఐక్యరాజ్యసమితి (ఐరాస) తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా, ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ వైఖరిని ప్రస్తావిస్తూ, అలాంటి దేశానికి ఐరాస భద్రతా మండలి ఉగ్రవాద నిరోధక ప్యానెల్‌లో వైస్ ఛైర్మన్ పదవి ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. మంగళవారం డెహ్రాడూన్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాల నిర్మూలన అంశంపై మాట్లాడుతూ రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు.అమెరికాలో 9/11 దాడుల అనంతరం ఏర్పాటైన ఉగ్రవాద నిరోధక ప్యానెల్‌కు పాకిస్థాన్‌ను వైస్ ఛైర్మన్ గా నియమించడం హాస్యాస్పదంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. "ఆ దాడికి సూత్రధారి అయిన వ్యక్తికి పాకిస్థాన్ ఆశ్రయం కల్పించిందన్న విషయం అందరికీ తెలుసు.

### ఏపీలో భిన్న వాతావరణ పరిస్థితులు..




## అఖిల పక్ష బృందాలతో సమావేశమైన ప్రధాని మోదీ..

- ఆపరేషన్ సిందూర్" తర్వాత వివిధ దేశాలకు భారత ప్రతినిధి బృందాలు
- పాక్ ప్రేరిత ఉగ్రవాదంపై భారత్ గట్టి వైఖరిని ప్రపంచానికి వెల్లడి
- మంగళవారం సాయంత్రం ప్రధాని మోదీతో ప్రతినిధుల సమావేశం




## జీహెచ్ఎంసీ మాన్సూన్ అత్యవసర బృందాలు హైడ్రాకు బదిలీ

- హైదరాబాద్‌లో వర్షాకాల అత్యవసర బాధ్యతలు ఇకపై హైడ్రా పర్యవేక్షణలో!
- ప్రభుత్వ ఆదేశాలతో విపత్తు నిర్వహణ మొత్తం ఒకే గొడుగు కిందకు
- నగరంలో 300 ప్రాంతాల్లో వరదనీరు నిలుస్తోందని గుర్తింపు



# టీజీపీఎస్సీ గ్రూప్-3 అభ్యర్థులకు అలర్ట్!

తెలంగాణలో గ్రూప్-3 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ముఖ్య గమనిక. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన ధృవపత్రాల పరిశీలన ప్రక్రియ వాయిదా పడింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) మంగళవారం సాయంత్రం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది.గ్రూప్-3 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను జూన్ 18వ తేదీ నుంచి జులై 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ జూన్ 6న ఒక షెడ్యూల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రక్రియను ప్రస్తుతానికి నిలిపివేస్తున్నట్లు కమిషన్ తాజాగా వెల్లడించింది.గ్రూప్-3 సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభించడానికి ముందే గ్రూప్-2 నియామక ప్రక్రియను పూర్తి చేయాలని పలువురు అభ్యర్థుల నుంచి టీజీపీఎస్సీకి విజ్ఞప్తులు అందాయి. ఈ వినతులను పరిగణనలోకి తీసుకున్న కమిషన్, గ్రూప్-3 ధృవపత్రాల పరిశీలనను వాయిదా వేయాలని నిర్ణయించినట్లు తన వెబ్‌నోట్‌లో పేర్కొంది.టీజీపీఎస్సీ కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలస్ ఈ విషయంపై స్పందిస్తూ, గ్రూప్-3 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు సంబంధించిన కొత్త తేదీల షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. అభ్యర్థులు తదుపరి ప్రకటనల కోసం టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను గమనిస్తూ ఉండాలని సూచించారు.

# ఏపీలో భిన్న వాతావరణ పరిస్థితులు...

రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు వాతావరణంలో భిన్న పరిస్థితులు నెలకొంటాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఒకవైపు కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, మరోవైపు కొన్ని ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలున్నాయని ఆయన వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ద్రోణి ప్రభావం కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయంలో గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు, అలాగే పెద్ద హోర్డింగ్‌ల వద్ద నిలబడరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

బుధవారం (జూన్ 11) వర్షసూచన

ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని డైరెక్టర్ తెలిపారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడవచ్చని ఆయన పేర్కొన్నారు.అధిక ఉష్ణోగ్రతల హెచ్చరిక మరోవైపు, బుధవారం (జూన్ 11) విజయనగరం, పార్వతీపురంమన్యం, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నెల్లూరు జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 40 నుంచి 41 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వివరించారు. ఈ జిల్లాల ప్రజలు ఎండ తీవ్రత పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఇలా రాష్ట్రంలో ఒకే సమయంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉ ఒడనున్నందున, ప్రజలు వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్‌డీఎంఏ విజ్ఞప్తి చేసింది. ముఖ్యంగా రైతులు, వృద్ధులు, చిన్నారులు మరింత అప్రమత్తంగా ఉ ఒడాలని సూచించింది.

# ఆర్టీసీ బస్‌పాస్ చార్జీల పెంపు: ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

- ఆర్టీసీ బస్‌పాస్ ధరల పెంపుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర నిరసన
- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్ బస్‌భవన్ ముట్టడి
- కవితను అరెస్ట్ చేసి చంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలింపు
- ప్రజలపై ఆర్థిక భారం మోపడమేనని ప్రభుత్వ తీరుపై కవిత విమర్శ
- ధరల పెంపుతో ఒక్కొక్కరిపై నెలకు రూ.300 పైగా భారం పడుతుందని ఆవేదన
- చాలా రూట్లలో విద్యార్థులకు బస్సులు లేవని కవిత ఆరోపణ

హైదరాబాద్‌లోని ఆర్టీసీ బస్‌భవన్ వద్ద మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బస్‌పాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఆ సంస్థ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. బస్‌భవన్‌ను ముట్టడించి, పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమం ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఎమ్మెల్సీ కవితతో పాటు పలువురు జాగృతి కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కవితను చంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బస్‌పాస్ ధరలు పెంచి సామాన్యులపై తీవ్రమైన భారం మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు."ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు, తక్కువ వేతనాలు పొందే ఉ ద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడతారు. ఈ ధరల పెంపుతో ప్రయాణికుడిపై నెలకు సుమారు 300 రూపాయలకు పైగా అదనపు భారం పడే అవకాశం ఉంది" అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వం అలవాటు పడిపోయిందని ఆరోపించారు. అంతేకాకుండా, విద్యార్థుల సౌకర్యార్థం అనేక మార్గాలలో తగినన్ని బస్సులు నడపడం లేదని తమ దృష్టికి ఫిర్యాదులు వస్తున్నాయని కవిత తెలిపారు.

# అఖిల పక్ష బృందాలతో సమావేశమైన ప్రధాని మోదీ.. థరూర్ కు షేక్ హ్యాండ్

ఆపరేషన్ సిందూర్' చేపట్టిన తర్వాత, భారత్ వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియజేయడానికి వివిధ దేశాల రాజధానులలో పర్యటించిన పలు పార్టీల ప్రతినిధి బృందాల సభ్యులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, ప్రతినిధి బృందాల సభ్యులు తమ పర్యటన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆయనకు షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందించారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఇప్పటికే ఈ ప్రతినిధి బృందాలతో సమావేశమై, పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదంపై భారతదేశం యొక్క బలమైన వాదనలను ప్రపంచానికి తెలియజేయడంలో వారు చేసిన కృషిని ప్రశంసించారు. సుమారు 50 మందికి పైగా సభ్యులతో కూడిన ఏడు ప్రతినిధి బృందాలు ఈ పర్యటనలు చేపట్టాయి. వీరిలో అధికశాతం ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కాగా, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ దౌత్యవేత్తలు కూడా ఉన్నారు. ఈ బృందాలు మొత్తం 33 విదేశీ రాజధానులు మరియు యూరోపియన్ యూనియన్‌ను సందర్శించాయి.ఈ ప్రతినిధి బృందాలలో నాలుగు పాలక కూటమికి చెందిన ఎంపీల నేతృత్వంలో పర్యటించాయి. వీటిలో రెండు బీజేపీ, ఒకటి జేడీ(యూ), మరొకటి శివసేన పార్టీలకు చెందినవి. మిగిలిన మూడు బృందాలకు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నాయకత్వం వహించారు. కాంగ్రెస్, డీఎంకే, ఎన్సీపీ(ఎస్పీ) పార్టీల నుంచి ఒక్కో ఎంపీ చొప్పున ఈ బృందాలకు నేతృత్వం వహించారు.వివిధ ప్రాంతాలకు వెళ్లిన ఈ బృందాలకు బీజేపీ ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, బైజ్యంత్ పండా, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎన్సీపీ(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే వంటివారు నాయకత్వం వహించారు. ఉగ్రవాదంపై పోరాటంలో జాతీయ ఐక్యత సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అఖిలపక్ష ప్రతినిధి బృందాలను పంపింది. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వంటి వారు కూడా పాలక కూటమి సభ్యులతో కలిసి విదేశాల్లో భారత వాణిని బలంగా వినిపించారు.ఈ ప్రతినిధి బృందాలలో కేంద్ర మాజీ మంత్రులు గులాం నబీ ఆజాద్, సల్మాన్ ఖుర్షీద్ వంటి ప్రముఖ మాజీ పార్లమెంట్ సభ్యులు కూడా పాలుపంచుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా తీర్చిదిద్దేందుకు డీపీఆర్ తయారీకి ఆదేశం

తీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. సినిమా షూటింగ్‌లకు అవసరమైన పోలీస్, ఫైర్, మున్సిపాలిటీ వంటి వివిధ శాఖల అనుమతులన్నీ ఒకేచోట, సింగిల్ విండో పద్ధతిలో లభించేలా చూడాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. ఈ అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో (ఎఫ్‌డీసీ) ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు.థియేటర్లలో ధరల నియంత్రణసినిమా థియేటర్లలో తినుబండారాల ధరలను కచ్చితంగా నియంత్రించాలని ఉప ముఖ్యమంత్రి, మంత్రులు అధికారులకు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.భూముల కేటాయింపు, చిత్రపురి కాలనీపై సమీక్షగతంలో ప్రభుత్వం ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కేటాయించిన 50 ఎకరాల భూమిలో నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో వివరించాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులను కోరింది. అలాగే, సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీ సమస్యలపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని నిర్ణయించారు.గద్దర్ ఫిలిం అవార్డుల నిర్వహణఈ నెల 14న గద్దర్ పేరిట ఏర్పాటు చేసిన ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, సమాచార శాఖ కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో గ్రూప్-1 మెయిన్స్ రిజల్ట్స్ విడుదల

- ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదల
- మే 3 నుంచి 9 వరకు జరిగిన పరీక్షలు
- నెల రోజుల్లోనే ఫలితాలను వెల్లడించిన ఏపీపీఎస్సీ
- నాలుగు వేల మందికి పైగా హాజరైన అభ్యర్థులు
- 1:2 నిష్పత్తిలో ఇంటర్వ్యూలకు ఎంపిక
- జూన్ 23 నుంచి 30 వరకు ఇంటర్వ్యూలు

ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1 సర్వీసుల భర్తీ ప్రక్రియలో కీలక ఘట్టం పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఏడాది మే నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ మెయిన్స్ పరీక్షలను నిర్వహించగా, సుమారు నాలుగు వేలకు పైగా అభ్యర్థులు హాజరయ్యారు.పరీక్షలు ముగిసిన నెల రోజుల వ్యవధిలోనే ఏపీపీఎస్సీ ఎటువంటి జాప్యం లేకుండా మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేసి ఫలితాలను ప్రకటించడం గమనార్హం. ఎంపికైన అభ్యర్థుల జాబితాను కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.మెయిన్స్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో మౌఖిక పరీక్షలకు (ఇంటర్వ్యూలకు) ఎంపిక చేసినట్లు ఏపీపీఎస్సీ వర్గాలు తెలిపాయి. ఈ ఇంటర్వ్యూలను జూన్ 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది. ఇంటర్వ్యూలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, కాల్ లెటర్లను త్వరలోనే అభ్యర్థులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రక్రియ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-1 స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నారు. అభ్యర్థులు తదుపరి సమాచారం కోసం ఎప్పటికప్పుడు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

# ఐరాస తీరుపై భారత్ తీవ్ర అసంతృప్తి, రాజ్ నాథ్ విమర్శలు

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఐక్యరాజ్యసమితి (ఐరాస) తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా, ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ వైఖరిని ప్రస్తావిస్తూ, అలాంటి దేశానికి ఐరాస భద్రతా మండలి ఉగ్రవాద నిరోధక ప్యానెల్‌లో వైస్ ఛైర్మన్ పదవి ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. మంగళవారం డెహ్రాడూన్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాల నిర్మూలన అంశంపై మాట్లాడుతూ రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు.అమెరికాలో 9/11 దాడుల అనంతరం ఏర్పాటైన ఉ గ్రవాద నిరోధక ప్యానెల్‌కు పాకిస్థాన్‌ను వైస్ ఛైర్మన్ గా నియమించడం హాస్యాస్పదంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. "ఆ దాడికి సూత్రధారి అయిన వ్యక్తికి పాకిస్థాన్ ఆశ్రయం కల్పించిందన్న విషయం అందరికీ తెలుసు. ఇది పాలకు పిల్లిని కాపలా పెట్టినట్టుగా ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు.ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ భద్రతకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వ వైఖరి మరియు కార్యాచరణ పద్ధతిని మార్చిందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. దీనికి తాజా, ఉత్తమ ఉదాహరణ 'ఆపరేషన్ సింధూర్' అని, ఇది భారతదేశ చరిత్రలోనే ఉగ్రవాదంపై జరిగిన అతిపెద్ద చర్య అని ఆయన అభివర్ణించారు.పాకిస్థాన్‌ను ఉగ్రవాదానికి తండ్రి (ఫాదర్ ఆఫ్ టెర్రరిజం) గా అభివర్ణించిన రాజ్‌నాథ్, ఆ దేశం ఎప్పుడూ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి శిక్షణ ఇస్తూ, అనేక రకాలుగా తన గడ్డపై సహాయం అందిస్తోందని ఆరోపించారు. ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్మూలించాలంటే, "ఈ రోజు ప్రపంచంలో ఉగ్రవాదానికి నిధులు సమకూర్చి, ఆశ్రయం కల్పిస్తున్న దేశాలను బహిర్గతం చేయడం కూడా చాలా ముఖ్యం" అని ఆయన నొక్కి చెప్పారు.పాకిస్థాన్‌కు లభించే ఆర్థిక సహాయంలో పెద్ద భాగం ఉగ్రవాదంపైనే ఖర్చు అవుతోందని, ఈ విషయంపై ప్రపంచం ఇప్పుడు మేల్కొంటోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అయితే, ఉగ్రవాదంపై పోరులో పెద్ద బాధ్యత కలిగిన ఐక్యరాజ్యసమితి ఈ విషయంలో ఒకే మాటపై నిలబడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. "దురదృష్టవశాత్తు, ఇటీవలి సంవత్సరాలలో ఐరాస తీసుకున్న అనేక నిర్ణయాలు ప్రశ్నార్థకంగా మారాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# సజ్జలకు నోటీసులు పంపిస్తాం... విచారణకు రావాల్సిందే: రాయపాటి శైలజ

- సజ్జల రామకృష్ణారెడ్డికి నోటీసులు పంపనున్న ఏపీ మహిళా కమిషన్
- రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో చర్యలు
- మంగళగిరిలో ఛైర్‌పర్సన్‌ను కలిసి ఫిర్యాదు చేసిన అమరావతి మహిళలు
- వైసీపీ నేతలు మానసిక క్షోభకు గురిచేస్తున్నారని ఆవేదన
- ఫిర్యాదు అందకముందే సుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్
- విషయాన్ని జాతీయ మహిళా కమిషన్‌కు నివేదిస్తామన్న ఛైర్‌పర్సన్ శైలజ

వైసీపీ సీనియర్ నేత, ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉ ద్దేశించి ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. సజ్జల రామకృష్ణారెడ్డికి త్వరలోనే నోటీసులు పంపిస్తామని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ మంగళవారం స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని ఆ నోటీసుల్లో ఆదేశించనున్నట్టు తెలిపారు.మంగళగిరిలోని మహిళా కమిషన్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజను కలిసిన రాజధాని ప్రాంత మహిళలు, సజ్జల వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఫిర్యాదు అందజేశారు. వైసీపీ నాయకులకు అమరావతి మహిళలంటే చులకన భావం ఏర్పడిందని వారు వాపోయారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అక్రమ కేసులు బనాయించి తమను తీవ్రంగా వేధించారని, ఇప్పుడు ఎన్నికల్లో ఓటమి అనంతరం ఆ పార్టీ నాయకులు తమను మానసికంగా మరింత క్షోభకు గురిచేస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు.రాష్ట్రంలో వైసీపీ కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం కావడానికి రాజధాని మహిళలే కారణమంటూ తమను కించపరిచేలా సజ్జల వ్యాఖ్యానించడం తగదని వారు హితవు పలికారు. ఇటువంటి వ్యాఖ్యలు తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాజధాని మహిళల నుంచి ఫిర్యాదు స్వీకరించిన అనంతరం ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ, ఈ విషయాన్ని జాతీయ మహిళా కమిషన్ కు కూడా వివరిస్తామని తెలిపారు. మహిళల నుంచి అధికారికంగా ఫిర్యాదు అందకముందే, మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ ఈ ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించిందని, ఈ మేరకు ఇప్పటికే జాతీయ మహిళా కమిషన్‌కు ఒక లేఖ కూడా రాసినట్లు ఆమె పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉ న్న వ్యక్తులు మహిళల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం తగదని శైలజ అన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి కమిషన్ ఎదుట హాజరై తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని ఆమె తేల్చిచెప్పారు.

# డిండిమండలంలో ముమ్మరంగా రెవిన్యూ సదస్సులు





డిండి జూన్10 నిజంచెపుతాం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు జూన్ 3 నుండి 16 వరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భాగంగా డిండి మండలంలోని కె గౌరారం మరియు జి. టి వానిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించినట్లు తాహసిల్దార్ అంబటి ఆంజనేయులు తెలిపారు. మండలంలో రెండు బృందా లుగా రెవెన్యూ అధికారులుగ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నామని మొదటి టీంకు తాహసిల్దార్ ఆంజనేయులు ఆధ్వర్యంలో, రెండవ టీము డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సరోజ ఆధ్వర్యంలో సదస్సులు కొనసాగుతున్నాయని తాహసిల్దార్ తెలిపారు. రైతులకు సంబంధించిన భూమి వివరములు, సర్వే నెంబర్లు తప్పుగా, పాసుబుక్కులలో పేరు తప్పుగా ప్రచురితమైన, భూమి ఎక్స్టెండ్ లో తేడాలున్నా, పట్టాదారు పాసుబుక్కులో కులము, గ్రామము, ఇంటిపేరు కుటుంబ సభ్యుల పేర్లు తప్పుగా ఉన్నట్లయితే, తదితర సమస్యలపై గ్రామసభలలోవిన్నవించుకోవాలని, అప్లికేషన్లు గ్రామ సభలో అందిస్తామని వాటికి ఆధార్ కార్డు జత చేసి అందించాలని,ఈ సదవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని, డిండి మండల తాహసిల్దార్ ఆంజనేయులు రైతులకు పిలుపునిచ్చారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా శ్రీ దైద రవీందర్



నకిరేకల్ జూన్ 10 ( నిజం చెపుతాం )తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి ప్రకటించిన ప్రధాన కార్యదర్శులలో,నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పార్టీ కష్టకాలంలో కార్యకర్తలను నడిపిస్తూ పార్టీకి సేవ చేసిన దైద రవీందర్ గారిని%ా×జ%ఆ గుర్తించి టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి గా నియమించారుఈ నియామకం పార్టీకి బలాన్నిస్తుందనమరియు కార్యకర్తలకు నూతనోత్సాహాన్ని ఇస్తుందని అందరూ హర్షం వ్యక్తం చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ బలోపేతం కోసం , కార్యకర్తల కోసం నిస్వార్థంగా పని చేసినని తన సేవలకు కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి ప్రధాన కార్యదర్శి గా నియమించినందుకు %ా×జ% పెద్దలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాకు మార్గదర్శకులు నా నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ఎమ్మెల్యే వేముల వీరేశం కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# పూర్తి పారదర్శకంగా బీదవారికే సంక్షేమ ఫలాలు...





- లబ్ధిదారులకు సర్టిఫికెట్ల పంపిణీ.
- కాంగ్రెస్ ప్రభుత్వ పారదర్శకత్వం నిరూపించుకుంది.
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

ఆలేరు జూన్ 10 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వై ఎస్ ఎన్ గార్డెన్ లో మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి సంక్షేమ పథకాలను మరియు ఇతర అభివృద్ధి పథకాలను ఆలేరు శాసనసభ్యులు సవివరంగా సభాముఖంగా తెలియజేయడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని అన్నారు.అలాగే భూములను దుర్వినియోగం చేసినటువంటి ధరణి ని రద్దు చేసి అందరికీ న్యాయం జరగాలని భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేశామన్నారు.భూభారతి వలన ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుందన్నభీర్ల.ఈ రోజు ఇందిరమ్మ ఇళ్ల సర్టిఫికెట్లు పంపిణీ పూర్తి పారదర్శకంగా,పార్టీలకతీతంగా బీదవారికి మాత్రమే అందజేయడం జరుగుతుందన్నారు.ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పారదర్శకతని నిరూపించుకోవడం అని తెలియజేశారు.ఆలేరు మండలము మరియు ఆలేరు పట్టణానికి చెందిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ అలాగే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎం.ఏ.ఎజాస్ ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందెమ్ సంజీవరెడ్డి,టీపీసీసీ జనరల్ సెక్రటరీ జనగామ ఉపేందర్ రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఏ.ఎజాజ్,మండల పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చింతలపని సునీత శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ కట్టే గుమ్మల సాగర్ రెడ్డి,ఎమ్మెస్ విజయ్ కుమార్,ఎఎంసి డైరెక్టర్, ఏగ్గిడి యాదగిరి,ఏగ్గిడి శ్రీశైలం,భాస్కర్,నరేందర్ రెడ్డి,కలకుంట్ల లోకేష్,జూకంటి సంపత్,నర్సింలు,కాసుల భాస్కర్,వస్రె రమేష్,విక్రమ్,వల్లెపు ఉప్పలయ్య,శక్రం శీను,మన్నె సంతోష్,కంసాని మహేష్,జూకంటి సంపత్,వల్లే నవీన్,కంద్లగద్ద నరేందర్,సుక్క రామస్వామి,ఐయ్య జ్ఞానేందర్,పాము అనిత,అంగడి అంజనేయులు,ఎండి.జావిద్,పర్వ నరేష్,ఎండి.గౌస్,ఆలేటి పాండు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్...

ఆలేరు జూన్ 10 (నిజం చెపుతాం) జూన్ 12వ తేదీన తెలంగాణ రాష్ట్రం అంతటా పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అలాగే అడిషనల్ కలెక్టర్ %ఆ% మున్సిపల్ ప్రత్యేక అధికారి సూచనల ప్రకారం అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరియు అంగన్వాడి స్కూల్ లలో పారిశుద్ధ్య పనులు నిర్వహించవలసినదిగా ఆదేశించారు.వారి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని అంగన్వాడి స్కూల్స్ మరియు ప్రభుత్వ పాఠశాలలలో పారిశుద్ధ్య పనులు చేయించడం జరుగుతుంది.అట్టి పనులను పర్యవేక్షించిన




మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్.

# పుట్టినరోజు వేడుకలకు దూరంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్



రాజపేట,జూన్10(నిజంచెపుతాం)పుట్టినరోజు వేడుకలకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ దూరంగా ఉన్నారు.ఇటీవల కాలంలో జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో తీవ్రవాద సంస్థలు సృష్టించిన మారణ హోమానికి ఎందరో అమాయక బిడ్డలు మరణించడం అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట బూటకపు ఎన్కౌంటర్ లు జరుపుతూ అనేకమంది ఆదివాసి బిడ్డలను పొట్టన పెట్టుకుని, జీవించే హక్కును కాలరాసిన సంఘటనలు ఆయాను తీవ్ర వేదనకు గురి చేశాయనీ, ఈ సందర్భంగా మంగళవారం తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. కావున మిత్రులు, శ్రేయోభిలాషులు,అభిమానులు నా జన్మదినానికి సంబంధించి ఎటువంటి ఆడంబరాలు చేపట్టవద్దని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడం సిగ్గుమాలిన చర్య



వలిగొండ జూన్ 10 (నిజం చెపుతాం) మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో వలిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కూరిమల్ల సుధాకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయస్తం మేనిఫెస్టో బోగస్ అని తెలంగాణలో విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాడిస్ట్ చర్యలు మానుకోవాలన్నారు. ప్రస్తుతం 1150 ఉన్న స్టూడెంట్స్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు 1400 లకు, 1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600 లకు, 1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి విద్యార్థులకు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా భరోసా కార్డు ఐదు లక్షలు, ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం, ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని మాట తప్పిన కాంగ్రెస్ అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు, ఇంటర్ పాస్ అయిన వారికి రూ. 25000, డిగ్రీలు పాస్ అయిన వారికి రూ. 50000, పీజీ పాసైన వారికి రూ.1,00,000, పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారికి రూ. 1,50,000, వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి విద్యార్థిని విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం పంగనామాలు పెట్టిందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే మేనిఫెస్టోలో పెట్టిన పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# స్కావెంజర్లకు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం





ఆలేరు జూన్ 10 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల స్థాయి స్కావెంజర్ లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.మంగళవారం నాడు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో స్కావెంజర్ ల ప్రాముఖ్యతను తెలుపుతూ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని,ఎలాంటి చెత్త పాఠశాలలో ఉండకుండా చూసుకోవాలని,పాఠశాలలో తరగతి గదులు,టాయిలెట్స్,పాఠశాల ఆవరణ ప్రతి రోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,శుభ్రపరిచే సమయంలో ఖచ్చితంగా మాస్క్,హ్యాండ్ గ్లౌస్ లు వాడాలని తెలిపారు.అనంతరం ఆర్పీ కోట శ్రీనివాస్ రావు శిక్షణ ఇవ్వడం జరిగింది.

# చెరువులో మునిగి విద్యార్థి మృతి...



డిండి జూన్10 నిజంచెపుతాం : డిండి మండల పరిధిలోని నగర దుబ్బ తండ గ్రామంలో సోమవారం 9న కరంథోతు సిద్దు తండ్రి చంద్రు వయస్సు 13 సంవత్సరాల విద్యార్థి తోటి స్నేహితులతో కలిసి వారి గ్రామ సరిహద్దులో ఉన్నటువంటి మిట్టన్ కుంట చెరువులో సాయంత్రం ఐదు గంటలకు స్నానానికి వెళ్లి ప్రమాదవశత్తు నీటిలో మునిగి చనిపోవడం జరిగింది. ఈరోజు అనగా మంగళవారం జూన్ 10న మృతుని తండ్రి కరంటోత్ చంద్రు యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు మృతదేహం అప్పగించడం జరిగిందని స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజు తెలిపారు.

# మున్సిపాలిటీ పరిధిలో కుక్కలను పట్టుకొని తరలించాలి

- పట్టణ బిజెపి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో
- మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డికి వినతి పత్రం



నేరేడుచర్ల జూన్,10( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల బీజేపీ పట్టణ అధ్యక్షులు కొణతం.నాగిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో కుక్కలు విపరీతంగా పెరిగి ప్రజలను, చిన్నపిల్లలను కరుస్తున్నాయి అని వీటిని వెంటనే పట్టుకొని తరలించాలని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించటం జరిగింది. అదేవిధంగా నేరేడుచర్ల పి.హెచ్. సి. లో కుక్కలు కరిస్తే సరైన వైద్యం మందులు అందుబాటులో లేవని అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలాగా చూడాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఉపాధ్యక్షులు కాంపల్లి నారాయణ రెడ్డి,సభ్యులు దేవిరెడ్డి. నాగిరెడ్డి, చంచల.కిరణ్ లు పాల్గొన్నారు.

# భూ - భారతి రెవెన్యూ సదస్సు, రైతుల సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్ల జూన్ 10( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండల పరిధిలోని మేడారం గ్రామ లో భూభారతి రెవెన్యూ సదస్సును మంగళవారం నేరేడుచర్ల మండల తాసిల్దార్ సైదులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతుల భూమిసమస్యలు ఉన్నవారు తాసిల్దార్ సైదులు గౌడ్ కి రైతులు 120 మంది దరఖాస్తులు ఇచ్చారు. వాటిని పరిశీలించి సమస్యను పరిష్కారం చేస్తామని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ మౌనిక, సీనియర్ అసిస్టెంట్ చంద్రయ్య, భూ భారతి కంప్యూటర్ ఉద్యోగి గణేష్, ఆర్. ఐ. నరసయ్య, కంప్యూటర్ ఆపరేటర్ రాము, జూనియర్ అసిస్టెంట్ సందీప్, రికార్డు అసిస్టెంట్ రాజు, వీఆర్ఏలు విజయ,పద్మ, ప్రసాద్,రెవెన్యూ సిబ్బంది మేడారం రెవిన్యూ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ ప్రారంభం...

**- న్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ.**

నేరేడుచర్ల జూన్ 10 (నిజం చెపుతాం న్యూస్): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశం కొరకు మంగళవారం నేరేడుచర్ల అధ్యాపకహా హా బృందం విద్యార్థుల అడ్మిషన్ల కోసం కాన్వాసింగ్హాహాకొనసాగుతా ఉంది ప్రభుత్వ జూనియర్ కళాశాలఅధ్యాపకులు బృందాలుగా ఏర్పడి గరిడేపల్లి మండలం పొనుగోడు, గడ్డిపల్లి,పాలకీడు మండలం జానపాడు, నేరేడుచర్ల మండలంమేడారం, , నేరేడుచర్ల,గరిడేపల్లి పాలక వీడు మండలాలలోనిహాగ్రామాలలో విస్తృతంగా ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం . విద్యార్థులు అధిక సంఖ్య లో నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విధంగా ప్రయత్నం చేస్తా ఉన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ,అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు



సైదులు,హహాశ్రీనివాస్, గణేష్, అంజయ్,వీరు, ప్రసాద్, వెంకన్న, సునీత, నరసింహ చారి, నరేందర్, వీరేశం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం 21వ వార్డు అధ్యక్షుడు నియామకం

హుజూర్ నగర్ జూన్10 నిజం చెపుతాం న్యూస్జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలోని 21వ వార్డు అధ్యక్షుడిగా కర్నే కృష్ణ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు మంగళవారం పట్టణంలోని బీసీ భవన్ లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలంతా ఐక్యతతో ముందు కొనసాగాలని, దాన్లో భాగంగానే నాయకత్వాన్ని పెంచే విధంగా నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు, నిర్మాణంలో భాగంగా బీసీ యువత, బిసి మహిళ నాయకత్వాన్ని హుజూర్నగర్ నియోజకవర్గం లో ఒక బలమైన శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. సామాజికంగా రాజకీయంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడేందుకు బిసి నాయకత్వం సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, ఉపాధ్యక్షులు చేకూరి నరసింహ చారి, మర్రిగూడెం గ్రామ అధ్యక్షులు



కడియం అశోక్, వార్డు అధ్యక్షులు కొత్తూరు బ్రహ్మాచారి, బండి నాగేశ్వరరావు, శెట్టి శ్రీనివాస్, రావినూతల ఇందిరమ్మ,, పొట్టికూటి శ్రీనివాస్ గౌడ్, ఎస్.కె అనీఫ్, గంజి శివ, ఉపతల లక్ష్మణ్, కీతా సుధాకర్, కొట్టు శేఖర్, ఓరుగంటి మధు జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# అమ్మ మాట - అంగన్వాడి బాట...

**- విద్యానగర్ రెండు వ అంగన్వాడి సెంటర్లో బడిబాట ర్యాలీ .**

నేరేడుచర్ల జూన్, 10(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోనిమంగళవారంవిద్యానగర్ రెండో వార్డులో అమ్మ మాట ు అంగన్వాడి బడిబాట ర్యాలీహహాకార్యక్రమంహహాలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలని మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల వరకు బాల బాలికలనుహహాఅంగన్వాడి స్కూళ్లకు పంపించవలసిందిగా కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు వార్డ్ ఆఫీసర్ మధు,విద్యానగర్ అంగన్వాడి టీచర్ ఉపేంద్ర ,ఆయా నాగమణి, మెప్మా సిబ్బంది సరిత, ఉష, రోజా, విద్యార్థుల



తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా ఈడ్పుగంటి సుబ్బారావు

హుజూర్ నగర్ జూన్ 10 నిజం చెపుతాం న్యూస్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా హుజూర్ నగర్ నియోజకవర్గము బూరుగడ్డ గ్రామానికి చెందిన ఈడ్పుగంటి సుబ్బారావు నియమితులయ్యారు. ఉత్తమ్ అనుచరుడిగా నియోజకవర్గంలో చిరపరిచితుడైన ఈయన తన తండ్రి మాజీ సర్పంచ్ ఈడ్పుగంటి లక్ష్మీనారాయణ వారసుడిగా రాజకీయ ఆరంగేట్రం చేశారు. బూరుగడ్డ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా రెండుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ గా పనిచేశారు.



ఈయన హయాంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని సంఘాల్లో తనదైన ముద్ర వేశారునిబద్ధతకు పట్టంహుజూర్ నగర్ నియోజక వర్గం ఏర్పడినప్పటి నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలను పాటిస్తూ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఈయన కృషి చేశారు. గత ఎన్నికల్లో హుజూర్ నగర్ నియోజక వర్గ ఎలెక్షన్ ఇంచార్జి గా పనిచేశారు తనను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కికోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ అధిష్టానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తన విషయంలో రుజువయ్యింది అని ఆయన అన్నారు. ఈ పదవికి తగు న్యాయం చేస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ నియామకం పట్ల యరగాని నాగన్న గౌడ్ , అరుణకుమార్ దేశముఖ్ ,నిజాముద్దీన్ , దొంగరి వెంకటేశ్వర్లుగూడెపు శ్రీనివాసదొంగరి సత్యనారాయణ, చక్కర వీరారెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# బడి మనదే.. బాధ్యత మనదే...

నేరేడుచర్ల జూన్, 10(నిజం చెపుతాం న్యూస్):దశాబ్దాలుగా సబ్బండ వర్గాల విద్యార్థులను హక్కున చేర్చుకున్న చదువులతల్లి ఒడి.. మనఊరిబడి.. పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల..చారిత్రక నేపథ్యం..దార్శనిక పథం.. భావితరాల భవిష్యత్తు ముడివడిన మనబడి పిలుస్తోంది రా కదలిరా అంటూ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు నేరేడుచర్ల పట్టణ ఆవాస ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి తమ అధునాతన విద్యాబోధన పాఠశాల "శతశాతం ఉత్తీర్ణత" ఉత్తమ ఫలితాలు ప్రభుత్వంద్వారా అందు సదుపాయాలు వివరిస్తూ కరపత్రాలనందిస్తూ తల్లిదండ్రులకు అవగాహనకల్పించి పాఠశాలలో చేరాలని ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట సందర్భంగా కోరుతున్నారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు పి వీరబాబు, ఎం సైదులు, రషీదా ,న్ జానకి రాములు,ఆర్ శౌరి, కే వెంకటేశ్వరరావు,ఏ అన్నపూర్ణ,ఎన్ నరసింహారావు, ఎం నాగమణి,



కె వెంకటరెడ్డి,ఎస్ డి అఫ్రోన్, ఎన్ వెంకటేశ్వర్లు, ఎం భానుమతి, వై జానయ్య, బికోజి, ఏం బాలు,టి రామ్మూర్తి, కే శ్రీనివాసరావు, పాల్గొన్నారు

# ఆర్యవైశ్య మహాసభ హుజూర్నగర్ పట్టణ మరియు మండల నూతన కార్యవర్గ నియామకం

హుజూర్ నగర్ జూన్ 10 నిజం చెపుతాం న్యూస్2025- 2027 గాను ఈరోజు సమావేశం జరుపబడినది ఇట్టి సమావేశంలో జిల్లా నూతన అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు గారిచే నూతనంగా నియమించిన ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులకు నియమాపక పత్రాలు ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15-6-25 ఆదివారం రోజున కోదాడలో జరిగే జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ గౌరవ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు కోదాడ శాసనసభ్యులు పద్మావతి ఉత్తమ్ రెడ్డి గారు మరియు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు పాల్గొంటారు కావున పెద్ద ఎత్తున ఆర్యవైశ్య సోదర సోదరీమణులందరు పాల్గొని ఈ కార్యక్రమను దిగ్వి జయం చేయవలసిందిగా కోరినారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు మాజీ అనంత రాములు మండల అధ్యక్షులు బచ్చు రామారావు గారు పట్టణ అధ్యక్షులు ఓరుగంటి నరసింహారావు కార్యదర్శి పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు సూర్యాపేట బండారు రాజా ఓరుగంటి నాగేశ్వరరావు మాజీ



కౌన్సిలర్ పేరూరి అశోక్ గెల్లి విద్యాసాగర్ ఈగ కోటేశ్వరరావు దోసపాటి నరసింహమూర్తి కరాలపాటి పాపారావు వీరవెల్లి వెంకటేశ్వర్లు పోలిశెట్టి వెంకటేశ్వర్లు ఉప్పల రామ్ నరేష్ ఆత్కూరి ఆంజనేయులు చిట్టిప్రో లు నాగేశ్వరరావు మట్టపల్లి శ్రీమన్నారాయణ నీరుమళ్ళ నరసింహారావు అయ్యప్ప తదితరులు పాల్గొనడం జరిగింది

# అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ స్థలం ఆక్రమిస్తే ఊరుకోం

**- ఫతేపురం గ్రామ అంబేద్కర్ యూత్ కమిటీ.**

నేరేడుచర్ల, జూన్ 10 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలం ఫత్తెపురం గ్రామ శివారులోని అంబేద్కర్ కమిటీ హాల్కు కేటాయించిన స్థలాన్ని కొంత మంది ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆ స్థలంను ఆక్రమిస్తే సహించేది లేదని ఆగ్రామ అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ కమిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో మంగళవారం నూతన బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కమిటీ హాల్ నిర్మాణం కోసం గ్రామస్థులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మచ్చ గురుమూర్తి, మచ్చ పెద్దశ్రీను, నగేష్, మారయ్య, సతీష్, వెంకటేష్,



ఉపేందర్, కరుణాకర్, అంజయ్, సుధాకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి బలవన్మరణం

గరిడేపల్లి జూన్ 10 (నిజం చెపుతాం) ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మంగళవారం రోజు గరిడేపల్లి ఎస్ ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రాయినిగూడెం గ్రామానికి చెందిన గుండు మహేష్ (36) అను అతను గత కొన్ని సంవత్సరాల నుండి హెచ్ పి పెట్రోల్ బంక్ లో పని చేస్తూ మద్యానికి బానిసై పనికి వెళ్లకుండా



ఇంటి వద్దనే ఉంటున్నాడు. దానితో పిల్లల చదువుల కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుచు జీవితం పై విరక్తి చెంది మంగళవారం రోజు ఉదయం సమయంలో భార్య షాప్ వద్దకు వెళ్లి వచ్చేసరికి తన భర్త ఉరేసుకొని చనిపోయాడు అని భార్య గుండు సంధ్యావతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ తెలిపారు.

# అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోండి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10 (నిజం చెపుతాం)జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, అటవీ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ, మారుమూల గిరిజన, అటవీ ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన కోసం శాఖలు అటవీశాఖకు ప్రపోజల్స్ పంపించాలని సూచించారు. అభివృద్ధి పనులకు అటవీశాఖ నుంచి ముందస్తు అనుమతులు పొందాల్సిన అవసరం ఉందని, ప్రతి శాఖ పరస్పర సమన్వయంతో కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. విద్యుత్ లైన్ల ఏర్పాటుకు పరివేష్ పోర్టల్ ద్వారా అనుమతులు పొందాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు. చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మార్గదర్శకాలను ఇతర శాఖలకు అటవీశాఖ వేగంగా పంపించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా అటవీ అధికారి నాగిని భాను, ఆర్డీఓ రత్నాకల్యాణి, సంబంధిత శాఖల ఇంజినీరింగ్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీ సమావేశం

గరిడేపల్లి జూన్ 10(నిజం చెపుతాం) గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గారకుంట తండా గ్రామంలో విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. మంగళవారం రోజు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ గ్రామంలోని గర్భిణీ స్త్రీలు సరైన పోషకాహారం తీసుకుంటూ మందులు వాడాలన్నారు. మరియు కాన్పులు గవర్నమెంట్ హాస్పిటల్ లో చేయించుకోవాలన్నారు. పిల్లలకు సక్రమంగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా మరియు ప్లాస్టిక్ వ్యర్థాలు, కొబ్బరి బోండాలు, పాత సీసాలు, పాత గాబులు లేకుండా చూసుకోవాలన్నారు మురికినీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. డెంగ్యూ మరియు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారుదోమలు కుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలన్నారు.




పోషకాహారం విషయంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలన్నారు. సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డాక్టర్ అక్షయ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సెక్రెటరీ రమ్య ఏఎన్ఎం విజయ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆశ కార్యకర్తలు భవాని గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, గ్రామ ప్రజలకు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ధనుగూడాలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10(నిజం చెపుతాం)ఉట్నూర్: ఆదివాసి గూడాల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ నార్నూర్ మండలం ధనుగూడ గ్రామస్తులు ఉట్నూర్ లోని క్యాంపు కార్యాలయంలో సుగుణక్కను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన సుగుణక్క త్వరలోనే పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి చిత్తగూడ నుంచి ధనుగూడ వరకు రహదారి నిర్మాణంతో పాటు మధ్యలో వున్న వాగుపై వంతెన నిర్మాణం, గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. వర్షాకాలం నేపత్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామస్తులందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నివాస పరిసరాలను పరిశుభ్రంగా



ఉంచుకోవాలని తెలిపారు, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.

# తెలంగాణ అభివృద్ధికి మోడీ సహకారం

**- బీజేపీ మండల అధ్యక్షులు మధుసుదన్ రావు**

జన్నారం , జూన్ 10 , (నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు గారి ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఘనంగా కృషి చేస్తుందని, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీను పునః ప్రారంభించడం రాష్ట్ర రైతాంగానికి అవసరమైన ఎరువులు విత్తనాలు కిషన్ సంబంధించిన తోడ్పాటు అందిస్తున్నారు కోట్ల రూపాయలు తెలంగాణ అభివృద్ధికి సంక్షేమానికి వెచ్చిచ్చిందని కొనియాడారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు జూన్ 5 నుంచి ఆగస్టు 15 వరకు ఏ కార్యక్రమంలో ఏ నాయకుని పర్యటన ఉన్న కనీసం ఐదు మొక్కలు నాటాలని, ప్రతి జిల్లాలో కలవరు వ్యక్తులతో ఒక సెమినా ఏర్పాటు చేసి ప్రజాస్వామ్య సైనికుడిని సన్మానించాలని, విద్యార్థులు కళాశాలలో విద్యా సంస్థలు కేంద్రం నిర్వహించాలని ఈ యొక్క కార్యక్రమాల గురించి సవివరంగా మండల నాయకులకు మరియు గ్రామ కార్యకర్తలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల శ్రీనివాస్,జిల్లా సీనియర్ నాయకులు నల్ల రవీందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కొంతం శంకరయ్య ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు పెద్ద ప్రభాకర్ మేడ నరహరి బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందవేని పవన్, మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు బెడద



గోపాల్ ఎస్టి మోర్చా అధ్యక్షులు బోడ తిరుపతి,ప్రధాన కార్యదర్శి జాదవ్ ప్రహ్లాద్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు లక్ష్మీరాజ్యం సోషల్ మీడియా ఇన్చార్జి దాసండ్ల నవీన్,సదాసింగ్,రాజు,ఉప్పు రాజన్న మీ నీరటి శ్రీనివాస సత్తన్న పూర్ణాచారి వీరాచారి పట్టణ అధ్యక్షులు రావుల సూర్యం మల్లేష్ వివిధ గ్రామాల శక్తి కేంద్రం ఇన్చార్జిలు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన చైర్మన్లను డైరెక్టర్లను సన్మానించిన్న నారాయణ్ రావు పటేల్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ముధోల్ నియోజకవర్గం లోని ఆత్మ చైర్మెన్ లను మరియు డైరెక్టర్ లను నియమించడం జరిగింది ఈ రోజు భైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో భైంసా ఆత్మ చైర్మన్ గా సిద్ధం వివేకానంద ముధోల్ ఆత్మ చైర్మన్ గా గన్ను నర్సారెడ్డి మరియు డైరెక్టర్ లను నియమితులు ఐనా సందర్భంగా ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు భోస్లె నారాయణ్ రావు పాటిల్ శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేసేరు

**కృతజ్ఞతగా చైర్మన్లు డైరెక్టర్లు....**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క కు అలాగే ముధోల్ నియోజకవర్గ ఇంచార్జి



మాజీ శాసనసభ్యులు భోస్లె నారాయణ్ రావు పాటిల్ కి కేంద్ర మాజీ మంత్రి వర్యులు సముద్రాల వేణుగోపాలచరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన భైంసా ఆత్మ చైర్మెన్ సిద్ధం వివేకానంద మరియు ముధోల్ ఆత్మ చైర్మెన్ గన్ను నర్సారెడీ మరియు డైరెక్టర్ లు ధన్యవాదములు తెలిపేరు,

# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10 (నిజం చెపుతాం)ఈవీఎంల భద్రతను పర్యవేక్షిస్తూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదామును రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. గోదాములో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కలెక్టర్ సమీక్షించారు. భద్రతా పరంగా ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీస్ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఈవీఎంల భద్రత, లాజిస్టిక్ ఏర్పాట్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరిపల్లి శ్రావణ్ రెడ్డి, సిరికొండ రమేష్, గంద్రత్ రమేష్, హైదర్,



మజర్, ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు గజానంద్, ఈడిఎం నదీమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

**- జన్నారం ఎస్సై - గొల్లపెల్లి అనూష**

జన్నారం , జూన్ 10 , (నిజం చెపుతాం న్యూస్): సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని జన్నారం ఎస్సై గొల్లపెల్లి అనూష అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టకూడదని ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా వ్యవహరించకూడదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చర్యలు తీసుకుంటాం అని అన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దని ఏదైనా వర్గాన్ని కించపరచడం, తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణింపబడుతుందని అన్నారు. ఒక గ్రూపులో ఇలాంటి పోస్టు షేర్ అయితే ఆ గ్రూపు అడ్మిన్ బాధ్యుడిగా



పరిగణింపబడుతాడని ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనుచిత పోస్టులు ఫార్వర్డ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని సామాజిక మాధ్యమాలు సమాజానికి మంచిని చేకూర్చే విధంగా ఉపయోగించుకోవాలి కానీ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక

జన్నారం , జూన్ 10 , (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ అధ్యక్షులుగా బోడ గోవిందు, ఉపాధ్యక్షులుగా వాసాల భాస్కర్ జనరల్ సెక్రెటరీగా మూగల సుధాకర్ జాయింట్ సెక్రెటరీ గా రేణిగుంట బాపూరావు క్యాషియర్ గా బండారి వినయసాగర్లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా మచ్చ శంకరయ్య సలహాదారులు,కోల పద్మారావు,కోల స్వామి దాస్ బండారి స్వామి,కండ్ల చంద్రయ్య,దాసరి ప్రకాష్,కొల్లూరి రాజన్న,జక్కుల శోభన్,కండ్లె జయరాజు,వాసాల అశోక్ ఐరగడ్డ,దుర్గ ప్రసాద్ గంగారపు మల్లేష్,మూగల యేసు,అక్కల రమేష్,సారం చిట్టి పుట్టకోక్కుల పెద్దన్న,మేకల కొమురయ్య,చిందం,లచ్చన్న,కుదురుపాక రాజన్న.కుదురుపాక రవి,బండారి మహేష్,గంగుల తిరుపతి,కండ్లె నవీన్,మూగల అజయ్,తాళ్ల పెల్లి గంగమల్లు,కోర కంటి శంకర్,బోర్లకుంట దుర్గయ్య,అయ్యోరి సత్తన్న,వాసాల మహేష్, కొప్పుల రాము,మండల నరేష్, మూగల ప్రవీణ్,మూగల అర్జున్





గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ నో పరేషాన్ రేషన్ దారులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్...అదిరిపోయే న్యూస్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 10(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ సరుకుల పంపిణీ సమయాన్ని ఈ నెల 30వ తేదీ వరకూ పొడిగించింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి తెలంగాణలో రేషన్ దుకాణాలలో ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒకేసారిమూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని అందించాలని నిర్ణయం తీసుకుంది. రానున్న మూడు నెలలు ప్రకృతి వైపరీత్యాలు వచ్చే అవకాశమున్నందున మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి అందించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలతో ఒక్కొక్క రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుడికి పద్దెనిమిది కేజీల బియ్యాన్ని అందిస్తుంది. కుటుంబంలో ఎంత మంది ఉన్నప్పటికీ అన్నిపద్దెనిమిది కేజీల బియ్యాన్ని ఇవ్వాలని నిర్ణయించింది.

**మూడు నెలలకు ఒకేసారి ఇస్తుండటంతో...**

అయితే ఒకేసారి రేషన్ బియ్యం ఇస్తుండటంతో రేషన్ దుకాణాల వద్ద రద్దీ పెరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకూ క్యూ లైన్ లతో పడిగాపులు పడుతున్నారు. అనేక మంది జాగారం చేయాల్సి వస్తుంది. తీరా తమ వంతుకు వచ్చేసరికి స్టాక్ అయిపోతుండటంతో నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అందుకే ఈ నెల 30వ తేదీ వరకూ రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయని, అందరికి పంపిణీ చేయడానికి సరిపడా స్టాక్ రేషన్ దుకాణాల వద్ద ఉందని ప్రభుత్వం ప్రకటించింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డులున్న వారందరికీ మూడు నెలలకు సరిపడా సన్న



బియ్యాన్ని అందచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది.

**గడువు పెంచడంతో...**

రేషన్ సరుకులను ఇచ్చే గడువును పెంచిన కారణంగా కొంత రద్దీ తగ్గుతుందని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మొత్తం 90 లక్షలకు పైగా రేషన్ కార్డులున్నాయి. అందులో మూడుకోట్ల మందికి సన్నబియ్యాన్ని తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది. ప్రతినెల రేషన్ దుకాణాలకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తుంది. ఎక్కడా బియ్యం కొరత అంటూ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డులు వస్తే మరో ముప్ఫయి లక్షల మంది లబ్దిదారులు పెరిగే అవకాశముంటున్నారు. ఈ సన్నబియ్యం పథకం కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 10,615 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. రద్దీని తగ్గించేందుకు, అందరికీ రేషన్ బియ్యం అందేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య...

ఇచ్చోడ జూన్ 10(నిజం చెపుతాం న్యూస్ టుడే) బోథ్ మండలంలోని పొచ్చార గ్రామానికి చెందిన గుమ్మిడియాల లక్ష్మణ్ (32) మద్యానికి బానిసై సోమవారం నెరడిగొండ మండలంలోని చించోలి గ్రామ హనుమాన్ ఆలయం సమీపంలోని అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు, ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. లక్ష్మణ్ ఏడాదికాలంగా అధ్యనికి బానిసై, వారం రోజుల క్రితం మేన బావ అజయ్ కుమార్ ఇంట్లో నుంచి రూపాయలు 20,000/-తీసుకొని మళ్లీ తిరిగి మళ్లీ తిరిగి ఇచ్చేశాడు. ఈ విషయం గ్రామస్తులకు తెలియడంతో తన పరుగు పోయిందని మనస్తాపం చెంది, సోమవారం తన స్నేహితుడు నితిన్ గౌడ్ కు ఫోన్ చేసి తాను చేసిన పనులు గ్రామస్తులకు తెలిసిందని పరువు పోయిందని చించోలి హనుమాన్ మందిరం వద్ద



చనిపోతున్న అని చెప్పాడు. లక్ష్మణ్ అన్న నరసయ్య గ్రామస్తులు కలిసి వెళ్లి చూడగా లక్ష్మణ్ ఉరివేసుకుని కనిపించాడు.

# పశువులు రహదారిపై సంచారం...

ఇచ్చోడ జూన్ 10(నిజం చేపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండల కేంద్రంలోని రహదారి పశువులకు అడ్డగా మారుతుంది. పగలు రాత్రి అనే తేడా లేకుండా అవి రహదారిపై సంచరిస్తున్నాయి ప్రధాన దారిపై వాహనాల దగ్గర వరకు వచ్చేదాకా పశువులు కనిపించడం లేదు దీంతో వాహనదారులు ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. అప్రమత్తంగా లేనప్పుడు పలుమార్లు ప్రమాదాల సైతం చోటు చేసుకుంటున్నాయి. రోడ్లపైకి పశువులు రాకుండా అరికట్టాలని వాహనదారులు పలుమార్లు చెప్పిన అధికారులు వేడచెవిన పెడుతున్నారు. పశువులు యజమానులు సైతం పశు సంపదాలను కాపాడుకోవాల్సింది పోయి రోడ్లపై వదిలేయడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తూన్నారు. ఈ సమస్యను మేజర్ గ్రామపంచాయతీ అధికారులు పరిష్కరించి రోడ్లపై పశు సంచారం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పశు యజమానులు సైతం పశువులను కాపాడుకోవలసిపోయి రోడ్లపై వదిలేయడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా





అధికారులు స్పందించి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు.

# రేషన్ కార్డులు ఉన్న వారికి శుభవార్త...

ఇచ్చోడ జూన్ 10,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండల కేంద్రంలోని అన్ని గ్రామాల ప్రజలు రేషన్ డీలర్ల వద్ద ప్రజలు ఆందోళన చెందుద్దని పౌర శాఖ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రేషన్ పంపిణీ గడువు ఈనెల 30వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు పౌరసరఫరా శాఖ మూడు నెలల స్టాక్ అందుబాటులో ఉందని, ప్రజలు ఆందోళన చెందద్దని ,అన్ని రేషన్ షాపులు పనిచేస్తాయని స్పష్టం చేసింది. కొన్ని చోట్ల స్టాకు లేక ప్రజలు రేషన్ తీసుకోవడం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున ఇచ్చోడ మండల ప్రజలందరికీ రేషన్ డీలర్లు ఈ నెల ఆఖరి వరకు మూడు నెలల రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుంది రేషన్ లబ్ధిదారులకు డీలర్లు తెలియజేయడం జరిగింది.



# ఎల్ఓసి చెక్కును అందజేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 10(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని పోతన్ పల్లి(ఆర్) గ్రామానికి చెందిన నాయకుని బాలయ్య అనారోగ్యం తో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా మంగళవారం రోజు వారి అత్యవసర ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి చెక్కు 150000 రూపాయల చెక్కును లబ్ధిదారునికి అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారితో పాటు నరసింహ రెడ్డి సిడిసి మాజీ చైర్మన్ తదితరులు ఉన్నారు



# ప్రభుత్వ బడిలో చేరండి ఉచిత విద్యను పొందండి

**- ప్రో జయశంకర్ బడిబాట కార్యక్రమము**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 10(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని గ్రామాలు,నారాయణఖేడ్ పట్టణంలో మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మార్వాడి గల్లీ, మహంకాళి నగర్, పటేల్ కాలనీ, ఇత్వార్ పేట్, భవాని నగర్ కాలని బాణపూర్ విద్యార్థుల ఇంటింటికి వెళ్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నారాయణ ఖేడ్ బడిలో చేరితే కలిగే ప్రయోజనాలను ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు యాదగిరి వివరిస్తూ మా పాఠశాలలో ఉచితంగానే విద్యార్థులకు పుస్తకాలు, నోట్ పుస్తకాలు దుస్తులు , అందించడంతోపాటు కంప్యూటర్ శిక్షణ, డిజిటల్ క్లాసుల బోధన, గ్రంథాలయం సైన్స్ లాబ్,ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనాలు, సంగీతము కళాత్మక విద్య, ఆత్మ రక్షణ కోసం కరాటే శిక్షణ, ఉచిత ఆరోగ్య పరీక్షలు, ఉచిత ప్రయాణభత్యం, తదితర అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయన్నారు . పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిందన్నారు ఈ





కార్యక్రమంలో బాణాపూర్ మాజీ సర్పంచ్ కవిత చన్ బసప్ప,గ్రామ కార్యదర్శి జ్యోతి, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాలుగొన్నారు

# ఖేడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తండ్రి నీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే...

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 10(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపాలిటీ తాజా మాజీ వైస్ చైర్మన్ పరశురాం గారి తండ్రి గౌలి నారాయణ అనారోగ్యంతో హైదరాబాద్లోని ప్రైమ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మంగళవారం ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



# శేర్లింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన బషీరుద్దీన్

శేర్లింగంపల్లి నల్లగండ్ల జూన్ 10మంగళవారం ( నిజం చెపుతా%శీ% న్యూస్ ) శేర్లింగంపల్లి నల్లగండ్ల కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ నూతనంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా నియమితులయ్యారు ఈ శుభ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ నివాసంలో ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ మొహమ్మద్ బషీరుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు



# ఈ నెల 7,8 వ తేదీలలో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు జరగడం అయినది.

భద్రాచలం జూన్ 10 (నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అందులో భద్రాచలం కు చెందిన కే.ఎన్.ఆర్ బ్యాడ్మింటన్ అకాడమి కి సంబంధించిన కొంతమంది యువకులు పాల్గొనడం జరిగినది.అందులో అండర్ 15 డబుల్స్ విభాగంలో తుషార్ మానస్ మరియు జి.కుశాల్ ద్వితీయ బహుమతి సాధించగా అదే అకాడమీ కు చెందిన నితిన్ మరియు తుషార్ మానస్ లు అండర్ 17 డబుల్స్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించడం జరిగినది అలాగే అండర్ 19 డబుల్స్ విభాగంలో నితిన్ మరియు మోహిత్ ద్వితీయ బహుమతి సాధించడం జరిగినది. వీరందరూ సీతారామ ఆఫీసర్స్ క్లబ్ షటిల్ ఇండోర్ స్టేడియంలో కె.ఎన్.ఆర్ బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన క్రీడాకారులు మరియు ఇద్దరు యువకులు సంతోష్ అండ్ ఆనంద్ మెన్స్ విభాగంలో ద్వితీయ



బహుమతి సాధించడం జరిగినది. వీరందరినీ కోచ్ నాగరాజు, ఎస్ ఎస్ ఆర్ ఓ సి క్లబ్ సీనియర్ క్రీడాకారులు, మరియు పట్టణ ప్రముఖులు అభినందించడం జరిగినది.

# కబ్జా రాయుళ్ళ నుండి లంగర్ హౌజ్ చెరువును కాపాడి, ప్రహారి గోడను నిర్మించాలి: హైదరాబాద్ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ ఇంద్ర సేన రెడ్డి...

**- హైడ్రా కు ఫిర్యాదు...**

గండిపేట్, జూన్ 10 (నిజం చెపుతాం): కబ్జా రాయుళ్ల నుండి లంగర్ హౌజ్ చెరువును కాపాడి ప్రహరీ గోడను నిర్మించాలని బిజెపి హైదరబాద్ పార్లమెంటరీ కన్వీనర్ ఇంద్రసేనా రెడ్డి అన్నారు.ఈ మేరకు ఆయన హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసిన ప్రకటన విడుదల చేశారు.38 ఎకరాలు ఉన్న లంగర్ హౌస్ చెరువును నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దత్తత తీసుకున్నారన్నారు.కాగా ఎఫ్ టీ ల్ లో ఉన్న ఈ చెరువును స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో కొందరు కబ్జా రాయుళ్లు అక్రమ నిర్మాణాలు చేసి 28 ఎకరాలకు చెరువును కుదించి ఆక్రమణకు గురి చేశారన్నారు.అంతేకాకుండా చెరువు నుంచి నీరు బయటకు పోవడానికి గతంలో ఉన్న తూములను కూడా ధ్వంసం చేశారని, చెరువు ఫెన్సింగ్ ను విరగొట్టి అక్రమంగా రోడ్డు నిర్మాణం చేసి చెరువు యొక్క స్వభావాన్ని పూర్తిగా మార్చి వేశారని ఆరోపించారు.అక్రమ నిర్మాణాలు చేపట్టిన వాటిని



తొలగించి లంగర్ హౌస్ చెరుకు పూర్వ వైభవం తీసుకురావాలని, చెరువుకు పకడ్బందీ ప్రహరీ గోడ నిర్మాణం చేసి పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దొమ్మేటి శ్రీకాంత్, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, ఆమంచి శ్రీకాంత్, శ్రవణ్ యువ మోర్చా కన్వీనర్ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో నకిలీ పత్తి విత్తనాలపై నిఘోది

మాడ్గుల జూన్ 10 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని పలు గ్రామాలలో కొంతమంది విత్తన దుకాణ నిర్వాహకులు నకిలీ పత్తి విత్తనాలను రైతులకు అమ్ముతున్నట్టు రైతులు బహిర్గతంగానే చెప్పుకుంటున్నారు.ఇది ఇలా ఉంటే మండలంలోని ఇర్విన్,కొత్త బ్రాహ్మణపల్లి, నర్సాయపల్లి,పెద్ద మాడ్గుల గ్రామాలలో రైతులు అధిక శాతం బీటీ త్రీ విత్తనాలు వాడుతున్నట్టు మండలంలో జోరుగా ప్రచారం కొనసాగుతుంది.ఏదేమైనా మండల వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు నిదర్శమని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎదేమైనా మండల వ్యవసా అధికారులు విత్తన దుకాణాలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి నకిలీ పత్తి విత్తనాలను,బిటి త్రీ విత్తనాలను అరికట్టి రైతులను ఆదుకోవాలని పలు గ్రామాల ప్రజలు సంబంధిత



అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజల పక్షాన నిలిచేది.. బిఎస్పీపార్టీ....

**-బీఎస్పీలో 26 కుటుంబాలు.. చేరిక**

**-రానున్న ఎన్నికల్లో నీలీ జెండాను ఎగరేస్తాం... బహుజన రాజ్యాన్ని సాధిస్తాం...**

**బిబహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల కమిటీ**

చర్ల జూన్ 10 (నిజం చెపుతాం)చర్ల మండల కేంద్రంలో బీఎస్పీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కొండా చరణ్ ఆధ్వర్యంలో పలు గ్రామాల నుండి 26 కుటుంబాలు బిఎస్పి పార్టీలో నియోజకవర్గ ఇన్చార్జి సామల ప్రవీణ్ మరియు చర్ల మండల పార్టీ ఇన్చార్జి చల్లగుండ్ల సతీష్ చౌదరీ ల సమక్షంలో చేరడం జరిగింది ముందుగా మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు అనంతరం సామల ప్రవీణ్ చల్లగుండ్ల సతీష్ చౌదరిలు మాట్లాడుతూ పార్టీలో చేరడానికి వచ్చిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు పార్టీ కండువా కప్పి 26 కుటుంబాలను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ప్రజల పక్షాన నిలిచేది బీఎస్పీ పార్టీనే అన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో బహుజన సమాజ్ పార్టీలో వీరు చేరడం వీరి చైతన్యానికి నిదర్శనం అని అన్నారూ ఈ ప్రాంతంలో బహుజన ఉద్యమం బలపడుతుందని అందుకు ఈ చేరికలే నిదర్శనం అని తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ మతమైనారిటీల ఐక్యత రోజురోజుకు పెరుగుతుందని చర్ల మండల నాయకత్వం



అందుకోసం ఎంతో కృషి చేస్తుందని అన్నారు రానున్న ఎన్నికల్లో చర్ల గడ్డపై నీలి జెండా కచ్చితంగా ఎగురుతుందని త్వరలోనే ఈ ప్రాంతంలో బహుజనులు రాజ్యాధికారం తప్పకుండా సాధిస్తారని అన్నారు చేరికలు చేయడంలో మండల కమిటీ చేసిన కృషి అద్భుతం అని తెలిపారు పార్టీ సిద్ధాంతాన్ని పార్టీ నాయకత్వాన్ని నమ్మి పార్టీలోకి వచ్చిన ఈ కుటుంబాలకు పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెన్నం మోహన్ పార్టీ మండల కోశాధికారి పంబి కుమారీ పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ పార్టీ ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్ పార్టీ కుదునూరు సెక్టార్ ప్రెసిడెంట్ పరిస్థితి త్రిమూర్తులు మరియు చేరికలు అయిన వారు తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు లేని గుంటూరు మిర్చి విత్తనాలు అమ్మకం పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు





**- రైతులను మోసగించాలని చూస్తే సహించేది లేదు**

**-కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహిమాన్**

జూన్ 10 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలంకొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలో అక్రమార్కులపై కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహిమాన్ కొరడా జులిపిస్తున్నారు వ్యవసాయ తరణం ఆసన్నమవడంతో డిఎస్ పి డివిజన్ పరిధిలోని పోలీస్ యంత్రాంగాన్ని సన్నద్ధం చేసి రైతులకు మోసపూరితంగా అక్రమ మార్గంలో విత్తనాలు పురుగుమందులు అమ్మేవారిపై పటిష్టమైన నిఘా ఉంచారుమంగళవారం ఉదయం జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ వివరాలు వెల్లడించారుసోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం అనంతారం గ్రామంలో మిర్చి విత్తనాలు విక్రయిస్తున్న ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పెద్ద కోరుకొండకి చెందిన జనతా సీడ్స్ మార్కెటింగ్ మేనేజర్ నున్న మహేష్,ఏన్కూరు మండలం జన్నారం గ్రామానికి చెందిన పల్లపు తిరుపతిరావు అనే ఇరువురు గత కొంతకాలం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు నందు జనతా సీడ్స్ షాపు వద్ద నుండి ప్రజ్వల్ సీడ్సిఎస్ పి కంపెనీ వారి కావ్య మిర్చి విత్తనాలను తక్కువ రేటు కొనుగోలు చేసి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎక్కువ దిగుబడులు వస్తాయని రైతులకు మాయమాటలు చెప్పి రైతులను మోసగిస్తున్నారు జూలూరుపాడు మండలం అనంతారం గ్రామంలో మిర్చి విత్తనాలు విక్రయిస్తున్న విషయమై మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందగా వారు అందించిన సమాచారం మేరకు స్థానిక పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కే వెంకటరత్నం,కానిస్టేబుల్ జి వెంకటేశ్వరరావు లతో కలిసి వెళ్లి గ్రామంలో తనిఖీలలో ఇద్దరు వ్యక్తులు విత్తనాలు అమ్ముతూ పట్టుపడ్డారు ఈ మేరకు వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 115 మిర్చి విత్తనాల ప్యాకెట్లను,హుండైక్రేట కారును,13 వేల రూపాయల నగదును,వారి వద్ద ఉన్న సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సై బాదావత్ రవికుమార్,క్లస్టర్ వ్యవసాయ శాఖ అధికారి జేవిడి ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారున్ని సన్మానించి ప్రోత్సహించిన.. పాకాల దుర్గాప్రసాద్



భద్రాచలం జూన్ 10 ( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం: బెస్ట్ క్రికెట్ అకాడమీ భద్రాచలం లో శిక్షణ పొందుతూ ఇటీవల కాలంలో హైదరాబాదు లో జరిగినటువంటి క్రికెట్ లీగ్ ఫ్రెండ్లీ మ్యాచ్లో 73 బంతుల్లో 214 పరుగులు చేసి 17 సిక్స్ లు 22 ఫోర్లు సాధించిన జి ప్రసన్నకుమార్ ఆర్థికంగా పేదవాడు ఈ విషయాన్ని భద్రాచలం క్రికెట్ అభిమాని ఎస్కే అజీమ్ ప్రముఖ ఐ టి సి కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో దుర్గాప్రసాద్ ప్రసన్న కుమార్ కి తన నివాసంలో శాలువాతో సత్కరించి 15000 ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ శరణ్ తేజ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్ శానిటేషన్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**- సిఐటియు డిమాండ్.**



భద్రాచలం జూన్ 10 (నిజం చెపుతాం న్యూస్ )మద్ది రెడ్డి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్ పెండి %శీ%గ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హాస్పిటల్స్ సూపర్ నెంట్ ముదిగొండ రామకృష్ణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డిలు మాట్లాడుతూ గత మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని లేనియెడల భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేసారు. కావున తక్షణమే పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, మరియుకాంట్రాక్ట్ కార్మికుల సంఘం నాయకులు ఉబ్బా రమా, ప్రమీల, రమణ, రమేష్, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14న కొత్తగూడెంలో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**- అల్లాడి పాల్ రాజ్**



భద్రాచలం జూన్ 10 నిజం చెపుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక ఏఎస్ఆర్ కాలనీ నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం డేగల శివఅధ్యక్షతననిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని 23 మండలాల ప్రతి గ్రామం నుండి మాల మహానాడు నాయకులు కార్యకర్తలు మాల మేధావులు, మాల ఉద్యోగులు, మాల యువకులు, మాల మహిళలు, మాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జయప్రదంచేయాలనిపిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు అల్లాడి రాజు, వెంకటేశ్వర్లు, తిరుమల కుమార్ ,తుమ్మల రాణి,కే సంధ్య, డేగల వెంకటమ్మ, భాస్కర్ రావు, ఎర్ర పోతుల నర్సమ్మ, కళావతి ,రాయపూడి లక్ష్మి , అల్లాడి సునీత అల్లాడి కమలా రాణి, సుధారాణి విజయ తుమ్మల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు నూతన కమిటీ ఎన్నిక

**- మండల అధ్యక్షులుగా రామిశెట్టి శ్రీనివాసరావు కార్యదర్శిగా ధర్మపురి వెంకటనారాయణ**

బోనకల్, జూన్ 10. నిజం చెపుతాం:బోనకల్ మండల కేంద్రంలో సాయిబాబా కళ్యాణమండపంలో ఏర్పాటుచేసి సమావేశంలో మంగళవారం మున్నూరు కాపు మధిర ఇంచార్జ్ ఆళ్ల కృష్ణ ఆధ్వర్యంలో మున్నూరు బోనకల్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షులుగా రామిశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శిగా గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన ధర్మపురి వెంకటనారాయణ,ను ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా మున్నూరు కాపు మహిళల నూతన అధ్యక్షులుగా ధర్మపురి విజయలక్ష్మి కార్యదర్శిగా రామిశెట్టి సునీతను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ధర్మపురి వెంకటనారాయణ మాట్లాడుతూ. మున్నూరు కాపు సమస్యలపై అనినిత్యం పోరాటాలు చేస్తామని మండలంలో ఉన్న ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని నన్ను గౌరవించి కార్యదర్శి పదవి ఇచ్చిన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధ్యక్షులు కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కమిటీ సభ్యులు పాల్గొన్నవారు.

# ప్రజలకు అండ ఎర్ర జెండా...







**- హక్కుల సాధనకై... పోరాటాలకు సిద్ధం..**

**- ఆపరేషన్ కాగార్ నరమేధాన్ని ఆపండ- బిఖనిజ సంపద దోచుకునేందుకే బిజెపి కుట్ర- బిస్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి**

**- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల నిలబెట్టుకోవాలి**

**- ఏజెన్సీలో పెస చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి**

**- సిపిఐ నేతలు భాగం హేమంతరావు, ఎస్కే సాబీర్ పాషా..**



చర్ల జూన్ 10 (నిజం చెపుతాం) నాటి నుండి నేటి వరకు ఎర్రజెండానే పేదలకు అండగా ఉందని, ఉంటుందని, నూరేళ్ల ఉత్సాహంతో హక్కుల కొరకు సమరశీల పోరాటాలు నిర్వహిద్దామని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. సిపిఐ చర్ల మండల 20వ మహాసభ మంగళవారం చర్ల సంతపాకల ప్రదేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అరుణ పతాకాన్ని సీనియర్ నాయకులు నూప తిరుపతి ఎగురవేయగా మహాసభ అమరులకు నివాళులు అర్పించింది. అనంతరం భాగం మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా వందేళ్లగా నిరంతరాయంగా అలుపెరగని పోరాటాలు సాగిస్తుందని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుదాం అన్నారు. ప్రపంచం మొత్తం నేడు ఎర్రజెండ వైపు చూస్తుందని, అనేక దేశంలో నేడు ఎర్రజెండా రెపరెపలాడుతోందని, రాబోయే రోజులన్నీ ఎర్రజెండా వే అని అన్నారు. అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టం కమ్యూనిస్టు పార్టీ పోరాటాల వల్లే వచ్చిందని చెప్పారు. ఇంకా అనేక ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులు చదువుకునేందుకు కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని, సాగునీటి ప్రాజెక్టులు మరమ్మతులు చేసి రైతాంగ రెండు పంటలకు సాగు నీరు అందించాలని, విద్య వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో నరేంద్ర మోడీ, అమిత్ షా లు నరమేధాన్ని చేస్తున్నారని, మావోయిస్టులు లేకుండా చేస్తే అడవుల్లో ఉన్న విలువైన ఖనిజ సంపదను కారు చౌకగా దోచుకొని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టొచ్చని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. వెంటనే ఆపరేషన్ కంగారును నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్తో యుద్ధం ఏర్పడినప్పుడు పొరుగు శత్రుదేశంతో చర్చలు జరిపిన బిజెపి ప్రభుత్వం సొంత దేశంలో సిద్ధాంతాల కోసం పోరాడుతున్న మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు ఎందుకు ఆలస్యం చేస్తుందని ప్రశ్నించారు. వచ్చే ఏడాది మార్చిన నిలాఖరు నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని అడవుల్లో రక్తపుటేరులు పారిస్తున్నారని, మావోయిస్టుల పేరిట ఆదివాసీలను హింసిస్తూ బిజెపి కాల్చి చంపుతోందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో పెస చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఆదివాసీలకే దక్కాల్సిన ఇసుక ర్యాంపుల్లో వారినే రేసింగ్ కాంట్రాక్టర్లు కూలీలుగా మారుస్తున్నారని, గిరిజన సంఘాల మధ్య చిచ్చుపెట్టి కొందరు పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇసుక ర్యాంపుల పేరుతో ఇబ్బడి ముప్పడిగా వందల కోట్లు దండుకొందని, అలాంటి పరిస్థితులు ఈ ప్రభుత్వంలో రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష మాట్లాడుతూ స్థానిక సమస్యల ఎన్నికలకు అంతా సిద్ధంగా ఉండాలని, గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లి జరగనున్న స్థానిక ఎన్నికల్లో సిపిఐ ప్రాతినిధ్యం ఉండేలా ఇప్పటినుండే ప్రణాళికలు రచించాలని అన్నారు. చట్టసభల్లో ప్రజాప్రతినిధులుగా కమ్యూనిస్టులు ఉంటే ధైర్యంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను నిలదీయడానికి అవకాశం ఉంటుందని, నేడు అసెంబ్లీలో ఉన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. స్థానికు ఎన్నికలు వస్తున్నందున గ్రామాల్లోకి కొన్ని గుంట నక్కలు వస్తుంటాయని, ఆశలు చూపించి మనసులు మార్చి ఓట్లు దండుకోవడానికి ప్రయత్నం చేస్తుంటారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోజుకో పార్టీ మారుస్తూ పూటకో కండవాని కప్పుకొని డబ్బుల కోసం కక్కుర్తి పడే అనేకమంది నాయకులు ఉన్నారని, కానీ నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నికార్స్ అయిన కమ్యూనిస్టులు కడదాకా ఎర్రజెండా తోనే ఉంటారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్తి హామిని నిలబెట్టు కోవాలన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వలస ఆదివాసీల పిల్లలకు కుల ధృవీకరణ పత్రాలు, పోడు చేసుకుంటున్న భూములకు పట్టాలు అందజేయాలని, ఏజెన్సీలో సాగు,తాగు నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు అంశాలపై మహాసభలో తీర్మానం ప్రవేశపెట్టారు ఈ కార్యక్రమంలోనూపా పోతయ్య, నూప తిరుపతిరావు, పాలంచ రామారావు,పాలెం సత్యనారాయణ,నానిపల్లి భద్రం,కనితి మంగమ్మ, ఉప్పులూరి నాగరాజు, గుంజి మాల్యాద్రి. పొడియం ఆదిలక్ష్మి, కాకర్ల అనసూయ, కోడిరెక్కల రాజారావు,ఆంధ్రు, వామనరావు, చల్లా. లక్ష్మీ నారాయణ, కోటి. ముత్యాల రావు, ఉప్పులూరి వెంకట నర్స మ్మ, కల్లూరి సీతారాములు, కట్టం నాగేశ్వరరావు, కట్టం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**చర్ల మండల సిపిఐ నూతన కమిటీ ఏకగ్రీవం**

చర్ల మండల సిపిఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, చర్ల లో జరిగిన సిపిఐ 20 మండల మహాసభ సందర్భంగా ఈ ఎన్నిక చోటుచేసుకుంది. మండల కార్యదర్శి గా నూప పోతయ్య, సహాయ కార్యదర్శులుగా కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు. అదే విధంగా 19 మందితో కార్యవర్గం, 55 మందితో మండల కమిటీ ఎంపికైంది.

# కనితి సతీష్ హత్యకు కారకులైన వారిని.. కఠినంగా శిక్షించాలి..

**- గోండ్వానా సంక్షేమ పరిషత్.. అధ్యక్షులు పాయం**



చర్ల జూన్ 10(నిజం చెపుతాం)కనితి సతీష్ ను కిరాతకంగా దాడి చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పోలీస్ కొత్త చట్టాల ప్రకారంగా ఉరి తీయాలి . గోండ్వా నా సంక్షేమ పరిష త్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారుమండల కేంద్రంలోమంగళవారం నాడు మాజీ ఎంపీపీ గొంది ము య్యన్న అధ్యక్షత న జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ భద్రాచలం పట్టణం జగదీష్ కాలనీకి చెందిన కనితి సతీష్( 24) సంవత్సరాలు వృత్తి ఆటో డ్రైవర్ గా కష్టపడుతూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు శనివారం సుమారు 40 మంది రౌడీ మూకలు మారనాయుదాలతో వచ్చి సతీష్ ఇంట్లో నుండి బయటికి లాక్కొని వచ్చి విశక్షణరహి తంగా దాడి చేస్తూన్న సమయంలో అన్నా వదిన అడ్డు వచ్చిన వారిపై కూడా దాడి చేస్తూ చేతులను వెనక్కి పట్టి కొడుతూ పై శాసికంగా ఆనందం పొందుతూ హల్ చల్ చేసిన రౌడీ మూకలపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని మానవ మృగంలాగా హత్యలు చేసేవారికి పార్టీలు అండగా ఉండి సపోర్టు చేస్తే ఇంకా రౌడీ మూకలు రెచ్చిపోతారని ఇలాంటి వారిపై పోలీస్ అధికారులు రాజకీయాలకు తలొగ్గ కుండాదుండగులు ఎంతటి వారినైనా సరే చట్టం ప్రకారంగా శిక్షించి సతీష్ కుటుంబ సభ్యులకు పూర్తి న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఆదివాసి నాయకుడు యాలం నరసింహారావు కుర్సం జగన్ మడివి కృష్ణ పాల్గొన్నారు.

# అంకురిత దీక్షపరుడికి దక్కిన అరుదైన గౌరవం..

**- పిసిసి జనరల్ సెక్రెటరీగా నల్లపు దుర్గాప్రసాద్..**

**- మారుమూల ఏజెన్సీ నుండి గాంధీభవన్ దాకా...**

**- అంచలంచెలుగా ఎదిగిన వైనం...**

**- జిల్లా వ్యాప్తంగా ప్రశంసల జల్లులు...**



చర్ల, జూన్ 10( నిజం చెపుతాం:) మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుండి నాలుగున్నర దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూ, అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీ కార్యకర్తల ఆశీస్సులు, నాయకుల సహకారాలతో, తను నమ్ముకున్న ముఖ్య గురువు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో సోమవారం ఏఐసిసి విడుదల చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గంలో జనరల్ సెక్రెటరీగా చర్ల మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్లపు దుర్గాప్రసాద్ ఎన్నిక కావడంతో మండలంలో, జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకొని, బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచారు జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గాప్రసాద్ కు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 1982లో రాజకీయ అరంగ్రేటం చేసిన తాము నాలుగున్నర దశాబ్దాల పాటు అనేకమంది పెద్దల సహకారాలతో వివిధ హోదాల్లో పార్టీ అభివృద్ధికి తమ శక్తి మేర కృషి చేశానని, దీనిలో పార్టీ కార్యకర్తలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. తమకు జనరల్ సెక్రెటరీ పదవి రావడానికి విశేష కృషి చేసిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జనరల్ సెక్రెటరీ నియామకానికి దోహదపడ్డ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రంకి ఉదయ ప్రభాకర్, బండారి రామకృష్ణ, చీమకుర్తి వీరభద్రం, గుండె పూడి భాస్కరరావు, చీమలమర్రి మురళీకృష్ణ, విజయ్ నాయుడు, కారంపూడి సాల్మన్ రాజు, ఆవుల పుల్లారావు, తోటమల్ల వరప్రసాద్, రుంజ రాజా, మడకం పద్మజ, కట్ట అమ్మాజీ, గూడపాటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ గోడ పత్రిక విడుదల



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 10 (నిజం చెపుతాం) జాతీయ లోక్ అదాలత్ గోడ ప్రకటన పత్రిక విడుదల చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏం. ఆర్ సునీత. 14.06.2025 నాడు జరగబోయే జాతీయ లోక్ అదాలత్ పై కక్షిదారులకు, ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రజా పరిసరాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార వ్యాప్తి కోసం జాతీయ లోక్ అదాలత్ గోడ ప్రకటన పత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని,సీనియర్ సివిల్ జడ్జ్ కళార్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కవిత, జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీలత పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## - వి.రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి,సీనియర్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్10 (నిజం చెపుతాం)చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు మంగళవారం వనపర్తి జిల్లాలోని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని సఖి కేంద్రంలో సమావేశం ఏర్పరిచారు. ఈ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బాల కార్మికుల చట్టం బాల్య వివాహాల చట్టం మోటార్ వెహికల్ చట్టం క్రైమ్ గురించి వివరించారు. కార్యక్రమంలో సఖి కేంద్రం ఇంచార్జ్ కవిత , డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య, ఉమెన్ హబ్ కోఆర్డినేటర్ భాస్కర్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రిని కలిసిన వంగ అరుణ్



## - బీసీ చైతన్య వేదిక తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ వంగ అరుణ్ కుమార్ గౌడ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 10 (నిజం చెపుతాం)రాజ్యసభ సభ్యుల పాక సత్యనారాయణని మరియు ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వసంశెట్టి సుభాష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ చైతన్య వేదిక తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ వంగ అరుణ్ కుమార్ గౌడ్

# నేడు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ...

## - హాజరుకానున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘరెడ్డి,జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, అదనపు కలెక్టర్,



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 10 (నిజం చెపుతాం)పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కార్యక్రమానికి సంబంధించి,11/06/25 రోజు బుధవారం వనపర్తి మున్సిపాలిటీ,వనపర్తి మండలం, గోపాల్పేట, రేవల్లి,ఏదుల మండలాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం 10:30 వనపర్తి మున్సిపాలిటీ మరియు వనపర్తి మండలం లబ్ధిదారులకు వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుంది.మధ్యాహ్నం 2 గంటలకు గోపాల్పేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోపాల్పేట మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టలను పంపిణీ చేస్తారు.మధ్యాహ్నం 3 గంటలకు రేవల్లి మండల కేంద్రంలోని రైతు వేదకలో రేవల్లి మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టలను పంపిణీ చేస్తారు సాయంత్రం 4 గంటలకు ఏదుల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏదుల మండల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేయనున్నారు.

# ఎస్సీ ఎస్టీలకు రావాల్సిన నిధులు,అందే విధంగా చర్యలు






## - రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 10 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ఎస్సీ ఎస్టీలకు రావాల్సిన నిధులు, వాటాలు ఖచ్చితంగా వారికే అందే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. మంగళవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందం సభ్యులు వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఐ.డి. ఒ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా అధికారులు, జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో చైర్మన్ సమీక్ష నిర్వహించారు.ఎస్సీ ఎస్టీ చైర్మన్ ఐడిఓసికి చేరుకోగానే జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అదనపు కలెక్టర్లు పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సమీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ జిల్లాలోని ముఖ్యమైన శాఖల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలలో ఎస్సీ ఎస్టీలకు దక్కాల్సిన వాటా దక్కిందా లేదా అనే వివరాలు ఆరా తీసారు. ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినోత్సవం విధిగా నిర్వహించాలని దానికి సంబంధించిన ఒక సంవత్సరము ప్రణాళిక ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.పౌర హక్కుల సమావేశము మొక్కుబడిగా కాకుండా గ్రామము చావడిలో లేదా పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులకు, మీడియా వాళ్లకు ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు. పౌర హక్కుల సమావేశంలో ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు వాటిని ఏ విధంగా పొందవచ్చు అనే విషయాల పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.దీనితో పాటు ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం తప్పకుండా నిర్వహించాలని, లేని పక్షంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కింద వచ్చే నిధులను ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి మాత్రమే కేటాయించాలని, ఏదైనా శాఖ ద్వారా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళిస్తే సంబంధిత అధికారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, కమిషన్ సభ్యులు కె. నీల దేవి, రాంబాబు నాయక్, కే. లక్ష్మీ నారాయణ, జె. శంకర్, ఆర్. ప్రవీణ్, ఈ డి ఎస్సీ కార్పొరేషన్ మల్లికార్జున్, జిల్లా అధికారులు, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సి. ఐ లు, ఎస్సై లు, తహశీల్దార్లు,విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రైతు నేస్తంను వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 10 (నిజం చెపుతాం) ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా నిర్వహించే రైతు నేస్తం వ్యవసాయ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండలం కంచిరావు పల్లి గ్రామ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు నేస్తం 57వ ఎపిసోడ్ లో రైతులు సేంద్రీయ ఎరువులు ఏ విధంగా తయారు చేసుకోవచ్చు, సేంద్రియ ఎరువును ఏవిధంగా ఉపయోగించాలి వాటి వల్ల రైతులకు కలగే లాభాలు ఏంటి అనేది వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. అదేవిధంగా వివిధ రకాల పంటల సాగు, మెళుకువలు, రైతుల సందేహాలను విని నివృత్తి చేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని రైతులు ప్రతి మంగళవారం రైతు వేదికకు వచ్చి సద్వినియోగం చేసుకొని పంటల సాగు పై అవగాహన పొందాలని సూచించారు. రైతు వేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని అందువల్ల రైతులు దొడ్డు రకం వడ్లు కాకుండా సన్న రకం వడ్లు మాత్రమే పండించాలని సూచించారు.అంతకు ముందు కంచిరావు పల్లి గ్రామంలోని మహేశ్వర ట్రేడర్స్ విత్తనాల షాపును కలెక్టర్ తనిఖీ చేశారు. ట్రేడర్ లైసెన్స్ కాపీ, స్టాక్ రిజిస్టరు పరిశీలించారు. స్టాక్ లో ఉన్న విత్తనాలను పరిశీలించి రైతులకు ఎంత ధరకు అమ్ముతున్నారని ప్రశ్నించారు.ఎరువుల నిల్వలను సైతం పరిశీలించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుకొని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవని సీడ్స్ వరి విత్తనాలు 30 కిలోల బ్యాగు ఉంటుందని, బ్యాగు కు రూ. 1200 చొప్పున అంటే కిలో రూ. 40 చొప్పున అమ్ముతున్నట్లు ట్రేడర్ వివరించారు.అనంతరం షాకాపూర్ గ్రామ రైతు వేదికలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. ఏ గ్రామంలో రెవెన్యూ సదస్సు ఎప్పుడూ నిర్వహించనున్నారో ముందే ప్రజలకు సమాచారం ఇవ్వడం, గ్రామంలో టామ్ టామ్ చేయించడం జరుగుతుందని అందువల్ల భూ సమస్యలు ఉన్న రైతులు వేరే ప్రాంతాల్లో ఉన్నా బంధువులు వారికి ఫోన్. చేసి పిలిపించుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. భూ సమస్యలు ఏమున్నా నిర్ణిత నమూనా దరఖాస్తులోనే ఇవ్వాలని, రైతులకు కాకుంటే ఫారం నింపేందుకు రెవెన్యూ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా అర్థం చేసుకొని అవసరమైన వాటికి సదస్సులోనే అందరిముందు పంచనామ చేసి నోటీసులు జారి చేశాక నెల రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. మరికొన్ని అక్కడే పరిష్కారం అవుతాయన్నారు. అందువల్ల ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆర్డిఓ సుబ్రమణ్యం, డి. టి నందకిశోర్, ఆర్.ఐ. రాఘవేంద్ర , మండల వ్యవసాయ అధికారి షేక్ మున్నా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షాన సిపిఐ నిరంతర పోరాటం...

## - సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 10 (నిజం చెపుతాం)మంగళవారం పెబ్బేరు మండల కేంద్రంలోని మహాజన హమాలీ సంఘం ఆఫీసులో మండల రెండవ మహాసభ గాంధీ అధ్యక్షతన జరిగింది. సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాములు, నియోజకవర్గ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. పోరాటాలు లేకుండా పేదల కష్టాలు తీరవన్నారు. కమ్యూనిస్టు పార్టీగా భారతదేశ స్వతంత్రం కోసం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, కార్మికుల కర్షకుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నది భారత కమ్యూనిస్టు పార్టీ ఈ పార్టీకి దేశంలో వందేళ్ళ పోరాట చరిత్ర ఉందన్నారు నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసి పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిందని, ఇండ్ల స్థలాలు, ఇండ్లు, రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, రైతు గిట్టుబాటు ధర, కూలి రేట్ల పెంపు కోసం, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ పని తదితర సమస్యలపై ప్రజలను ఏకం చేసి కమ్యూనిస్టులు పోరాడితేనే పాలక ప్రభుత్వాలు అమలు చేశాయన్నారు.పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను, రైతు చట్టాలను ఈ పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేసి కార్మికులను కర్షకులను బానిసలుగా చేసే పద్ధతులను అవలంబిస్తున్నాయని కార్మిక, రైతు చట్టాల పరిరక్షణకై పోరాటాలు చేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు గాంధీ, పెద్ద మన్యం నాయకులు శాంతమూర్తి,వంశీ,రిక్షా రాముడు, పెద్దమగులయ్య, కురుమయ్య, సహదేవుడు, చంద్రయ్య,చిన్న మొగులయ్య, డి కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను మర్యాదపూర్వకంగా..కలిసిన రామగుండం ఎమ్మెల్యే





రామగుండం జూన్ 10, (నిజం న్యూస్)రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్.రాజ్ ఠాకూర్ హైదరాబాద్‌లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నివాసంలో.. మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రామగుండంలో ని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( ఎస్ఐఎంఎస్) అభివృద్ధికి అవసరమైన పలు మౌలిక సదుపాయాల నిర్మాణానికి సంబంధించి మంత్రికి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రంలో ముఖ్యంగా ఎస్.ఐ.ఎం.ఎస్ వద్ద ఉన్న రాజీవ్ రహదారి పై పాదచారుల రక్షణార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం,అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు మరియు వారి సహచరుల (అటెండెంట్స్) కోసం ప్రత్యేకంగా డైనింగ్ హాల్, రెస్ట్ రూమ్స్ మరియు మార్చురీ నిర్మాణానికి సంబంధించిన సదుపాయాల ఏర్పాటును కోరారు.రామగుండం ప్రాంతానికి మెడికల్ సేవల విస్తరణ,రోగుల సౌలభ్యం,భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే గారు మంత్రి కి వివరించారు.మంత్రి దామోదరా రాజనర్సింహ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి,సంబంధిత శాఖల ద్వారా.. చర్యలు తీసుకోవడానికి హామీ ఇచ్చారు.

# నిరుపేద వృద్ధురాలికి ఆర్థిక సహాయం అందచేత

**- ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్**

ఏటూరునాగారం జూన్ 10: (నిజం చెపుతాం) ఏటూరునాగారం మండల ప్రాంతానికి చెందిన అనుము సమ్మక్క ఉండటానికి సరైన ఇల్లు లేని దినస్థితిలో జీవిస్తుంది అని తెలుసుకున్న ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు ఆమె ఇంటికి వెళ్లి చూడగా ఆమె కరెంట్ కూడా లేక జీవిస్తున్న దిన స్థితి చూసి చలించిపోయారు. ఆమె పరిస్థితి ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ గ్రూప్ లో వివరించగ దాతలు ముందుకు వచ్చి ఆమెకు సహాయం చేసారు. 2000/- విలువ చేసే సామాగ్రితో ఆమెకు కరెంట్ సౌకర్యం కలిగించి, 3500/- నిత్యావసర సరకులు అలాగే, 1500/- విలువ చేసే టేబుల్ ఫ్యాన్, 1200/- విలువ చేసే గ్యాస్ ఇచ్చి ఆమెకు అండగా నిలిచారు. సమ్మక్క ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో



సయ్యద్ వహీద్, మహమ్మద్ మున్నా, జగన్నాధం నాగ సాగర్, గద్దల చరణ్, అరవింద్, రాజేష్, జానకి, రాజేష్, రెడ్డి రోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మండలం, జనగామ గ్రామంలో రెవెన్యూ సదస్సు..

రామగుండం జూన్ 10,( నిజం న్యూస్)భూ భారతి చట్టం ద్వారా.. సాధాబైనామ ల ద్వారా,కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరణ నూ చేయాలని, రామగుండం మండలం జనగామలో..నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అధికారులకు దరఖాస్తు అందించడం జరిగిందని,సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా,ఆయన గ్రామంలో ఉన్న ప్రజలు సాదా బైనామాల ద్వారా,కొనుగోలు చేసిన వ్యవసాయ భూములను,ఇంటి స్థలాలను,ఆబాది భూములను క్రమబద్ధీకరణ చేయాలని,వారికి భూమి హక్కులు కల్పించాలని ఆయన అధికారులను కోరారు.తెలంగాణ రాష్ట్ర లో దాదాపు పది లక్షల పైన ప్రజలు సాదా బైనామాల ద్వారా,వివిధ రకాల భూములను 2014 సంవత్సరం కు కొనుగోలు చేశారని,వాటిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం,ధరణి చట్టం లో అవకాశం లేనందున క్రమబద్ధీకరణ చేయలేదని,కనుక రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం కింద క్రమబద్ధీకరణ చేస్తామని పేర్కొన్నందున క్రమబద్ధీకరణ చేయాలని,ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# జడ్పీహెచ్ఎస్ స్కూల్ శతాబ్ది ఉత్సవాలు

జడ్చర్ల జూన్ 10(నిజం చెపుతాం)జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని, ఎల్లుండి అనగా తేది: 12-06-2025 (నూతన విద్యా సంవత్సర ప్రారంభపు రోజు) నాడు 101 వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా, మంగళవారం నాడు శతాబ్ది ఉత్సవాల సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. పాఠశాల ప్రారంభపు రోజున (12-06-25) ఉదయం ప్రార్థనా సమయానికి కేక్ కటింగ్ నిర్వహించిన అనంతరం శతాబ్ది ఉత్సవాల ప్రారంభానికి గుర్తుగా వంద మొక్కలు నాటడం (పాఠశాల ఆవరణలో) చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే గారిని ఆహ్వానించాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలోస్కూల్ పూర్వ విద్యార్థులు రవిశంకర్ భాదిమీ రమణాచార్యులు పెద్ద బాలకృష్ణ




శ్రీహరి కంచుకోట ఆనంద్ ఆకుల వెంకటేప్రధానోపాధ్యాయుడు మక్బుల్ విలేకరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి కార్యవర్గ సమావేశం

జడ్చర్ల జూన్ 10, (నిజం చెపుతాం)మంగళవారం భారతీయ జనతా పార్టీ జడ్చర్ల పట్టణ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనకు 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ జడ్చర్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జడ్చర్ల పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది... రాబోయే రోజులు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్క్రమాలు గురించి చర్చించడం జరిగింది...ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతారాం బిజెపి పట్టణ అధ్యక్షులు ఎడ్ల అమర్నాథ్ గౌడ్, , రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ముచ్చర్ల కృష్ణయ్య , రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బాలకృష్ణ , అధికార ప్రతినిధి ఎడ్ల బాలకార్ధన్ గౌడ్ , మహిళా మోర్చా మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాపోతుల శ్రీనివాస్ గౌడ్ ,మండల ఇన్చార్జ్ సామల నర్సింలు , జిల్లా కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, ఎస్సీ మోర్చా నగర అధ్యక్షులు




జగదీష్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బొక్క నవీన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, బీజేవైఎం జడ్చర్ల పట్టణ అధ్యక్షులు పిట్టల నరేష్, వెంకట్, జ్యోతి,కరుణశ్రీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు...

# జన్మదిన సందర్భంగా అన్నదానం

జడ్చర్ల మే10, (నిజం చెపుతాం)సినీ హీరో, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా ఈరోజు సత్యేశ్వర సేవా ఆశ్రమంలో జడ్చర్ల నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు జి.వెంకటరమణ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలిక చైర్ పర్సన్ కోనేటి పుష్పలత విచ్చేసి నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్, వెంకటయ్య,కోనేటి నరసింహులు,బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు వెంకటయ్య మేస్త్రి,వసుంధర శీను, పరమటయ్య, జగదీశ్వర్, వెంకటయ్య, శ్రీశైలం, శ్రీను, శివ , మధు పాల్గొన్నారు.




# మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలిన..నాలుగు రోజులును%శీ%డి పట్టించుకోని,నగరపాలక అధికారులు..

రామగుండం జూన్ 10, (నిజం న్యూస్) రామగుండం పట్టణంలో మెయిన్ రోడ్డులో..22వ డివిజన్ మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి,నాలుగు రోజులుగా నీరు వృధాగా పోతున్న,మునిసిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని సామాజిక కార్యకర్త గూడూరు లవన్ కుమార్ ఆరోపించారు.వృధాగా పోతున్న నీరుతో..పక్కన ఉన్న మురికి నాలా నిండిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారని, రామగుండం బల్దియా అధికారులు వెంటనే స్పందించి,మరమ్మతులు చేయించాలని సామాజిక కార్యకర్త గూడూరు లవన్ కుమార్ నగరపాలక అధికారులను కోరారు



# అనుమతి లేని ప్రైవేట్ స్కూల్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి..

**- ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఎస్ఎఫ్ఐ వినతి.**
**- జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు**
**- అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ కుమ్మరి రాజ్ కుమార్**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 10: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజుల దోపిడీ ని అరికట్టాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని అనుమతులు లేని పాఠశాలలను విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ కుమ్మరి రాజు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పర్మిషన్ రద్దు చేయాలని అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ స్కూళ్లలో పేద వారి దగ్గర నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్స్ పై వెంటనే విచారణ జరిపి స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని దాంతోపాటు అనుమతులు లేని పాఠశాలలకు వెంటనే మూసివేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా విద్యా సంవత్సరం మొదలు కాకముందే ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యం గ్రామీణ స్థాయి వరకు వెళ్లి అడ్మిషన్స్ చేస్తున్నారు తక్షణమే వారి పైన చర్యలు తీసుకోవాలి దాంతోపాటు స్కూల్స్ ఓపెన్ కాకముందే లక్షల లక్షల బుక్స్ బినామీన పేర్లతో రూమ్స్ ఏర్పాటు చేసి పుస్తకాలు అమ్ముతున్నారు. తక్షణమే ఈ సమస్యలన్నింటిని దృష్టిలో ఉంచుకొని జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించాలని ఈ సందర్భంగా వారిని కలిసి కోరడం జరిగింది. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా వారు అన్నారు.

# పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో..ఎంపీ గడ్డం వంశీకృష్ణ పర్యటన..

రామగుండం జూన్ 10, (నిజం న్యూస్)గత మూడు రోజుల క్రితం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబటిపల్లి,మేడిగడ్డ గోదావరిలో గల్లంతై మృతి చెందిన కుటుంబాలను పరామర్శించనున్న పెద్దపల్లి ఎం.పీ గడ్డం వంశీకృష్ణ.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, మనోధైర్యం కల్పించేందుకు వారి కుటుంబాలను కలవనున్న ఎం.పీమృతుల కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం తరఫున తన వంతు సహాయం చేస్తూ..సీ.ఎం దృష్టికి తీసుకువెళ్లి మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున న్యాయం జరిగేలా,కృషి చేయనున్నారు.



# ఖని:ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో గుర్తుతెలియని మహిళ శవం

రామగుండం జూన్ 10(నిజం న్యూస్)గత 06 రోజుల క్రితం గోదావరి నది ప్రాంతంలో..అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తుతెలియని మహిళను గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి,తరలించి చికిత్స ఇప్పించడం జరిగింది.మహిళ ఆరోగ్యం మరియు మానసిక స్థితి బాగాలేదు.చికిత్స పొందుతూ..మంగళవారం రోజున, మరణించడం జరిగింది.ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి లో గుర్తుతెలియని మహిళ శవంభద్రపరచడం జరిగింది.ఇట్టి మహిళ యొక్క వివరాలు తెలియరాలేదు.కావున ఫోటోలో ఉన్న మహిళ ను ఎవరైనా గుర్తిస్తే గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, 8712656516 లకు సమాచారం అందిచగలరు.



# తప్పిపోయిన బాలుని తల్లికి అప్పగింత

జడ్చర్ల మే 10, (నిజం చెపుతాం)మంగళవారం జడ్చర్ల బస్టాండ్ లో ప్యాసింజర్ పద్మ కొడుకు అయినా శివ.. తల్లి మరిచి.. తప్పిపోయి రాజాపూర్ కు బస్సులో పోగా.... ఆర్టీసీ సిబ్బంది సహాయంతో తల్లికి అప్ప చెప్పినారు ... ఆ బాబు జడ్చర్ల బస్టాండ్ లో ప్లాట్ఫారంపై ఉండగా అక్కడ ఉన్న ఆర్టీసీ సిబ్బంది గమనించి.... స్టేషన్ మేనేజర్ జయరాజ్,, ఏ డి సి నరసింహులు, ట్రాఫిక్ గైడ్ శివరాములు, ట్రాఫిక్ గైడ్ వెంకటయ్య,, సెక్యూరిటీ లింగంపేట నర్సింలు బాబును తల్లికి అప్ప చెప్పడం జరిగినది



# భవిష్యత్తు కార్యాచరణ కై విజయవాడలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం లోని ప్రముఖులు భేటీ

బాపట్ల( నిజం చెపుతాం )విజయవాడ పూర్ణానందపేట లోని ఫ్రీమాషన్ హాల్ బిల్డింగ్ లో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి సభ్యులు భవిష్యత్తు కార్యాచరణ మరియు ప్రణాళికల పై రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ప్రముఖ మాజీ సైనికులతో భేటీ నిర్వహించబడింది. భేటీలో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క మొదటి జనరల్ బాడి మీటింగ్ ను వచ్చే నెల 20 వ తేదీన అనగా 20 జులై 2025 వ తేదీన అనంతపురంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి అని మరియు అనంతపురంలో జరిగే మొదటి జనరల్ బాడి మీటింగ్ లోనే రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న మాజీ సైనికుల నామినేటెడ్ పోస్టులకు ప్రమాణ స్వీకారం కూడా జరిపించాలి అని నిర్ణయించినట్లు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. అడహాక్ కమిటీ కన్వీనర్ గా వ్యవహరించిన కె గోవిందరావు గారు పటిష్టంగా తయారు కాబడిన బైలా ను వివరించి, నామినేటెడ్ పదవుల విధివిధానాల గురించి వివరించారు. రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ సూరెడ్డి శివకుమార్ గారు స్వాగత సుమాంజలితో సభను ప్రారంభించి, సభ యొక్క ఉద్దేశాన్ని సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ఉ



పాధ్యక్షులు పట్నం విశ్వేశ్వర రావు, ట్రెజరర్ ఉమా మహేశ్వరరావు, గౌరవాధ్యక్షులు అన్నే రామారావు, గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు అడపా శంకర్, గురు ప్రసాద్ , గురాయ రెడ్డి, ఎస్ పాపారావు, శరత్ బాబు, రంగనాయకులు, సుంకి రెడ్డి, డి సత్యనారాయణ, భాస్కరరావు మహిళా సభ్యురాలు బి సీతాదేవి మొదలగువారు పాల్గొన్నారు.

## గాంధీనగర్ మునిగిపోతే దిక్కెవరు



### - గాంధీనగర్ గ్రామస్తుల ఆవేదన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 10 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గాంధీనగర్ గ్రామం నుండి వెళుతున్న రైల్వే పనులను గాంధీనగర్ గ్రామస్తులు అడ్డుకున్నారు. వారు మాట్లాడుతూ.. మా గ్రామం ఒక పక్క సింగరేణి నుండి వస్తున్న దుమ్ము ధూళితో ఊపిరాడక రోగాల వాడిన పడుతున్నామని మరో పక్క వరదలతో మునిగిపోతున్నామని, అది చాల నట్టు ఇప్పుడు మళ్ళీ కొత్తగా బీటీపీఎస్ రైల్వే లైన్ కారణంగా మా ఊరు వర్షాకాలం వచ్చే వరదలతో పూర్తిగా మునిగిపోయి ఆర్థికంగా ఆరోగ్య పరంగా నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ప్రభుత్వం మాకు న్యాయం చేసి ఈ ప్రాంతం నుంచి సురక్షితమైన ప్రాంతానికి మమ్మల్ని తరలించాలని మాకు న్యాయం చేయాలని ముక్తకంఠంతో గ్రామస్తులు అందరూ బీటీపీఎస్ రైల్వే లైన్ పనులను అడ్డుకున్నారు. మాకు న్యాయం జరిగే వరకు రైల్వే లైన్ ప్రాజెక్ట్ పనులను అడ్డుకుంటామని నాకు న్యాయం చేసి మమ్మల్ని సురక్షితమైన ప్రాంతానికి మా గ్రామాన్ని తరలించాలని గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను బి టి పి ఎస్ రైల్వే అధికారులను వేడుకుంటున్నారు.

# జులై 9న మున్సిపల్ కార్మికుల పనులు నిలుపుదల చేస్తాం

### -సమ్మె నోటీస్ ఇస్తున్న తోకల ప్రసాద్

కాకినాడ, జూన్ 10 (నిజం ప్రతినిధి): ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ బుద్వి చరణ్ గారికి సమ్మె నోటీస్ అందజేస్తున్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం 36 వేల రూపాయలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,12 గంటల పని దినాలు పెంపుదల విరమించుకోవాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, ఆప్కాస్ వర్కర్స్ పారిశుధ్య కార్మికులకు రిటైర్మెంట్ బెన్ఫిట్స్ వర్తింప చేయాలని,పారిశుద్ధ్య కార్మికులు దుర్భరమైన జీవితాలు గడుపుతూ చెత్త కుప్పల్లో, కంపుకొట్టే కాలువలలో,రోడ్లపైన పనిచేసిన, చర్మవ్యాధులతో అనారోగ్యానికి గురైన 60 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పనిచేస్తే కనీసం ప్రభుత్వం మా సేవల సర్వీసును గుర్తించడం లేదని,చివరికి రిటైర్మెంట్ అయ్యేసరికి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం బెనిఫిట్స్ మంజూరు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితోపారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించాలని, ఎవరికీ ఇచ్చిన ఇవ్వకపోయినా పారిశుధ్య కార్మికుల తప్పనిసరిగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపచేయాలని ఆయన అన్నారు. రిటైర్మెంట్ అయిన, మృతి చెందిన వారి స్థానంలో వారి కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రిటైర్మెంట్ వయోపరిమితి పెంపుదల చేయాలని తదితర డిమాండ్ల సాధన కొరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జులై 9 వ తేదీన పర్మినెంట్ ఎంప్లాయ్



మినహా ఆప్కాస్ వర్కర్స్ పారిశుద్ధ్య కార్మికులు, టాయిలెట్ వర్కర్స్, కాకినాడ స్పెషల్ సానిటేషన్ వర్కర్స్ అన్ని రంగాల కార్మికుల విధులు నిలుపుదల చేస్తామని సమ్మెలో పాల్గొంటామని, మా సమస్యల కోసం చేస్తున్న సమ్మెకు ప్రజల సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, జనిపల్లి అప్పన్న, రవీంద్ర, నాగేశ్వరరావు, తాతారావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణముల కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 10 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాల కొరకు అర్హులైన వారి నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనిన పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు . రిట్రో ఫిట్టేడ్ మోటార్ వాహనాలు 51, బ్యాటరీ వీల్ చైర్లు 15 , మొబైల్ బిజినెస్ బ్యాటరీ వీల్ చైర్లు20 , బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో 1 , హైబ్రిడ్ వీల్ చైర్ 5 , లాప్టాప్స్ 23 , టాబ్స్ 13 , 5%+% స్మార్ట్ ఫోన్ 3 మరియు ట్రై సైకిల్ వీల్ చైర్లు వినికిడి యంత్రాలు కొరకు ఆన్లైన్ ద్వారా %ట్త్రజూం:?/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు, అర్హతను అనుసరించి సహాయ ఉపకరణముల కొరకు ఈనెల 18లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చేసుకున్న దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం %×ఖూజ% , గ్రౌండ్ ఫ్లోర్ 1 నందు దరఖాస్తులు అందించవలసిందిగా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు ఇతర వివరముల కొరకు 63019 81960,, 83310 06010.

# యోగాంధ్ర ఆసనాలతో నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్...





కాకినాడ, జూన్10 (నిజం ప్రతినిధి): ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్స్ పరిష్కరించాలని సుమారు 35 రోజులుగా కాకినాడలో విక్టోరియా వాటర్ వర్క్స్ వద్ద సమ్మె జరుగుతుంది. ఈ సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దతు తెలిపారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 35 రోజులుగా ఇంజనీరింగ్ వర్కర్స్ సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ప్రభుత్వం మారితే జీవితాలు మారతాయని, మా జీతాలు పెరుగుతాయని ఆశ పడ్డామని ఆశలన్నీ అడియాసలుగా మిగిలాయన్నారు. ఓడ దాటేవరకు వాడ మల్లన్న వాడ దాటిన తర్వాత బోడి మల్లన్న చందంగా ప్రభుత్వం కనబడుతుందని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ వర్కర్స్ లో సీనియార్టీ ప్రకారం జీతాలు పెంచాలని,కనీస వేతనాలు అమలు చేయాలని, ఇంజనీరింగ్ విభాగంలో నీటి సరఫరా, వీధి దీపాలు,టెక్నికల్ నాన్ టెక్నికల్, సెక్యూరిటీ గార్డ్స్, పార్కు మద్దూర్ తదితర రంగాల్లో వర్కర్స్ పనిచేయుచున్నారని వారి సమస్యలపై డిప్యూటీ సీఎం గారు తక్షణమే స్పందించాలని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు ఏ ఐ టి యు సి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను ఆయన అన్నారు. పెరుగుతున్న అధిక ధరల అనుగుణంగా జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయాలని, పండగ జాతీయ సెలవు అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో భాగంగా కాకినాడ విక్టోరియా వాటర్ వర్కర్స్ వద్ద సమ్మె చేస్తున్నారని,కార్మికుల సహనాన్ని పరీక్షించొద్దని, ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి చిత్తశుద్ధితో తక్షణమే కార్మికులను చర్చిలకు పిలిపించి చర్చలు సఫలం చెయ్యాలని ఆయన అన్నారు.

## ప్రజాస్వామ్యానికి ప్రమాదం

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పదకొండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అట్టహాసపు సంబరాలు, ప్రచారార్భాటం సాగిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ జమ్మూకాశ్మీర్ రియాసిలో చినాబ్ రైల్వే వంతెనను ప్రారంభిస్తూ దేశ అభివృద్ధికి ప్రతీకగా జాతీయ జెండా పట్టుకొని మరీ వక్కాణించారు. బిజెపి శ్రేణులు ఊరూ వాడా వికసిత భారత్ పొలి కేకలు లంకించుకున్నాయి. బిజెపి 2014లో అధికారపీఠమెక్కగా ఈ పదకొండేళ్లల్లో దేశ సగటు మనిషి బతుకు ఎంత మెరుగ్గా ఉందనే ప్రశ్న తలెత్తుతుంది. మోడీ పాలనలోకొచ్చినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో పదవ స్థానంలో ఉండగా మూడవ స్థానానికి చేరేందుకు దూసుకెళుతున్నామంటోంది బిజెపి. వాస్తవంగా ఆ పరిస్థితి ఉందా? వార్షిక వృద్ధి రేటు కొన్నేళ్లపాటు పది శాతం ఉండాలి. గతేడాది 6.5 శాతం కూడా లేదు. ఇంకా తక్కువేనని రేటింగ్ సంస్థలు చెబుతున్నాయి. కోవిడ్ అనంతరం పుంజుకోవాల్సిన వృద్ధి అప్పటికంటే దిగజారింది. అలాంటప్పుడు మూడవ ఆర్థిక వ్యవస్థ ఎలా సాధ్యం? జనాభాలో చైనాను

# ఉప్పాడ కొత్తపల్లిలో సిఐటీయూ నిరస





పిఠాపురం కాంసెన్సీ యు కొత్తపల్లి మండలం (నిజాం రిపోర్టర్) జూన్ 10 రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపై పెంచిన గంటలను ఐసిటియు ఆగ్రహం వ్యక్తం చేస్తుంది ప్రభుత్వం పనితీరుతో కార్మికులకు అదనపు భారం కలుగుతుందని ఐసిటియు ప్రధాన కార్యదర్శి కే వి వి సత్యనారాయణ విమర్శించారు ప్రభుత్వం తీసుకున్న 10 గంటల నిర్ణయాన్ని వెనక తీసుకొని ఎనిమిది గంటల పనితీరును తీసుకురావాలని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు అనంతరం ఎమ్మార్వో చెన్నారావు కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఐ సి టి యు సి ఐ కె నాగేశ్వరరావు ఐ సి టి యు సభ్యులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా పదో తరగతి ప్రతిభావంతులకు నగదు పురస్కారాల పంపిణీ

**- ఇష్టపడి చదవండి లక్ష్యాన్ని సాధించండి:ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సేవలు అభినందనీయం..**

**-బంగారు భవిష్యత్తుకి ఇంటర్మీడియట్ అత్యంత కీలకకం: జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి..**

**- ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఐపీఎస్ కి ఎంపికయ్యా: ఎస్పీ పరితోష్..**



పటాన్ చెరు జూన్ 10(నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో.. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై.. పురస్కారాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపిన వెంటనే సంతోషం వ్యక్తం చేసి కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని తెలిపారు. తాను విద్యార్థి దశలోనే కలెక్టర్ కావాలన్న లక్ష్యం ఏర్పరచుకొని.. అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని.. లక్ష్యాన్ని సాధించానని విద్యార్థులకు వివరించారు. లక్ష్య సాధనలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవడంతోపాటు.. నిరాశ నిస్పృహాలు సైతం ఎదురయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని.. అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి సబ్జెక్టును ఇష్టపడి చదువుతూ.. బలమైన పునాది ఏర్పరచుకోవాలని కోరారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అనేది అత్యంత కీలకమని.. దీని ఫలితాల ఆధారంగానే మనం ఏం సాధించాలనుకున్నామో స్పష్టత లభిస్తుందన్నారు. విద్యార్థి లక్ష్యసాధనలో ఉపాధ్యాయులు మెంటర్ పాత్ర పోషించాలని.. తల్లిదండ్రులు ప్రతి అడుగులో తోడుగా నిలవాలని కోరారు. ప్రధానంగా పదవ తరగతి పరీక్షల సమయంలో విద్యార్థులలో మానసిక ధైర్యం పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులతో పాటు, పరీక్ష సామాగ్రి అందించడంతోపాటు ఫలితాలు వెలువడిన అనంతరం నగదు పురస్కారాలు పంపిణీ చేయడం ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఇటీవల 30 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజంలోని అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. బీహార్ రాష్ట్రంలోని.నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తాను ఐపీఎస్ సాధించాలన్న లక్ష్యంతో విద్యార్థి దశ నుండే ప్రణాళికాబద్ధంగా చదువుతూ లక్ష్యాన్ని సాధించానని తెలిపారు. కల కలగా మిగిలిపోకూడదని.. దాని సాధనకు నిరంతర కృషి అవసరమని తెలిపారు.పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మినీ ఇండియా గా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అత్యధిక శాతం నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న లక్ష్యంతో.. గత దశాబ్ద కాలంగా ప్రతి ఏటా పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులు నిర్వహించడంతోపాటు పరీక్షల సమయంలో పరీక్ష సామాగ్రిని అందిస్తూ వారికి తోడుగా నిలుస్తున్నామని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన. విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థులకు మొదటి బహుమతి 3 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి రెండు వేల రూపాయలు, తృతీయ బహుమతి ఒక



వెయ్యి రూపాయల చొప్పున తొమ్మిది లక్షల రూపాయల నగదు పురస్కారాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులోనూ. విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి నేడు కలెక్టర్లుగా, ఐపీఎస్ అధికారులుగా ఉద్యోగాలు సంపాదించి ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని తెలిపారు. నేటి తరం యువత పెడదారి పట్టకుండా జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని అభిలాషించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీనివాస్.. వివిధ అంశాలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.